WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
బుధవారం 16 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 198
పేజీలు: 08 | వెల: రూ.2:00






## స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

**గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా**

హైదరాబాద్,జూలై15(సాక్ష్యం): తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. ఇటీవలే కేబినెట్ ఆమోదించిన రిజర్వేషన్ బిల్లుకు ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో

మిగతా 2 లో..





## రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు

**డిప్యూటి సిఎం భట్టికి బిజెపి అధ్యక్షుడు లీగల్ నోటీసులు**

హైదరాబాద్,జూలై15(సాక్ష్యం): తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు షాక్ ఇచ్చారు. రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు.

మిగతా 2 లో..

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ప్రభుత్వం ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది.



### బచావత్ అవార్డు స్ఫూర్తికే
# విరుద్ధంగా చర్చ

**బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ పెట్టడం సరికాదు**

- గోదావరి నదిపై కొత్తగా నీటి కేటాయింపులా?
- ఏ ప్రాజెక్టుకైనా కొత్తగా కేటాయింపులు చేయరాదు
- కృష్ణా పెండింగ్ ప్రాజెక్టులపై చర్చ జరగాలి
- దిండి, పాలమూరులకు జాతీయ హోదా ఇవ్వాలి
- ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రమే చేపట్టాలి
- ప్రాణహితకు 80 టీఎంసీల నీటిని కేటాయించాలి
- బనకచర్లపై కేంద్రానికి తెలంగాణ లేఖ

హైదరాబాద్,జూలై15(సాక్ష్యం): గోదావరి నది జలాల పంపిణీపై రేపు (జులై 16) ఢిల్లీలో జరిగే రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి ముందు తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే విషయం తెలిసిందే. అయితే ఈ సమావేశంలో బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించే అంశాన్ని ఏపీ తన ఎజెండాలో పేర్కొనగా, దీనిపై చర్చించాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్రం జలశక్తి మంత్రిత్వ శాఖకు లేఖ రాసింది. దీంతో రేపు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఎలా జరుగుతుంది? అందులో బనకచర్ల ప్రాజెక్టు చర్చకు వస్తుందా రాదా అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ రేపు రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి

మిగతా 2 లో..

## నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

**జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్**

**బనకచర్లపై ఎపి ప్రభుత్వం పట్టు**

**తెలంగాణ లేఖతో సమస్య జటిలం**

న్యూఢిల్లీ/హైదరాబాద్,జూలై15(సాక్ష్యం): ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ..కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో

మిగతా 2 లో..

### పెట్టుబడులకు నిలయంగా
# తెలంగాణ

- అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తాం
- పారిశ్రామికవేత్తలు పెట్టుబడులతో రండి
- రాష్ట్రానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెస్తాం
- జీనోమ్ వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





హైదరాబాద్,జూలై15(సాక్ష్యం): తెలంగాణను పెట్టుబడులకు నిలయంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టే వారికి అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తామని, పెట్టుబడులతో ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా తుర్కపల్లి జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయోలాజిక్స్ పరిశ్రమ నూతన యూనిట్‌కు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్న పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందిస్తున్నామన్నారు. "ప్రపంచ బల్క్ డ్రగ్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుంది. దేశంలో 33 శాతం టీకాలను కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నారు. బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం ఇక్కడే ఉత్పత్తి చేస్తున్నారు. కొవిడ్ సమయంలో దాదాపు వంద దేశాలకు వ్యాక్సిన్ అందించిన ఘనత జీనోమ్ వ్యాలీకి దక్కింది. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉంది. పారిశ్రామిక రంగం అభివృద్ధికి అవసరమైన రాయితీలు, ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాలు, అనుమతుల జారీ తదితర విషయాల్లో సానుకూల వాతావరణం కల్పిస్తాం. తెలంగాణను మరింత అభివృద్ధి చేసేందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలి" అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాలను ముందుకు తీసుకువెళ్లే విధంగానే

మిగతా 2 లో..





## భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

- ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్

ముంబై,జూలై15(సాక్ష్యం): టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం

మిగతా 2 లో..



## ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

- క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి
- ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు
- గగన్‌యాన్‌కు శుభాంశు శుక్లా అనుభవం జోడింపు

కాలిఫోర్నియా,జూలై15(సాక్ష్యం): భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్‌ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్

మిగతా 3 లో..

## తెలంగాణకు అన్యాయం జరగదు

- బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి
- బిసిల్లో ముస్లింలకు చోటు తగదు
- దీనిపై బిజెపి త్వరలోనే ఉద్యమిస్తుంది
- కేంద్ర హోంమంత్రి బండి సంజయ్

కరీంనగర్,జూలై15(సాక్ష్యం): తెలంగాణకు కేందప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల

మిగతా 3 లో..



## వాణిజ్య పన్నుల శాఖలో ముగ్గురి బదిలీ

**అక్కడే తిష్టవేయడంతో ప్రభుత్వం చర్యలు**

హైదరాబాద్,జూలై15(సాక్ష్యం): వాణిజ్య పన్నులశాఖలో ముగ్గురు అదనపు కమిషనర్లపై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. చాలాకాలంగా డివిజన్లు వదిలి వెళ్లని వీరు అధికారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అదనపు కమిషనర్లుగా పదోన్నతులు పొందినా డివిజన్లు వదిలి వెళ్లడానికి ఈ ముగ్గురు ఒప్పుకోవట్లేదని వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో వీరిపై బదిలీ వేటు పడింది. సికింద్రాబాద్ నుంచి వాసవీ జగన్నాథం, అబిడ్స్ నుంచి లావణ్య,

మిగతా 2 లో..

### కాళేశ్వరం కుంభకోణంలో
# మరో వికెట్

- విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావు అరెస్ట్
- ఎసిబి సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తింపు



హైదరాబాద్,జూలై15(సాక్ష్యం): ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును ఎసిబి అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్‌లో మురళీధరరావు నివాసంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆయనను ఎసిబి అధికారులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు.

మిగతా 2 లో..

# సంపాదకీయం

## బిసి రిజర్వేషన్లు...స్థానిక ఎన్నికల సమరం !

బిసి రిజర్వేసన్లు, స్థానిక ఎన్నికల చుట్టూ ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేంద్రీకృతం అయ్యింది. ఈ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ రెండాకులు ఎక్కువే చదివింది. రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని కులగణన చేపట్టిన, బిసి రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ ప్రతిపాదించింది. బిసిల ఉద్యమాన్ని నెత్తికెత్తుకునే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. ఎందుకంటే పదేళ్లు అధికారంలో ఉండగా ఏనాడు కనిపించని నిఆదం కాంగ్రెస్ రాగానే అందుకుంటే ఫలితం ఇవ్వలేదు. ఇది కేవలం రాజకీయ ఎత్తుగడగా ప్రజలకుకూడా అర్థం అయ్యింది. మొత్తంగా ఇప్పుడు బిసి రిజర్వేషన్ల పేటెంట్ కాంగ్రెస దక్కించుకుంది. దీనిని ప్రధాన ఎజెండగా చేసుకుని అడుగులు వేస్తోంది. విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతోంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. సెప్టెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటు రిజర్వేషన్ల అమలు లో వేగం పెంచింది. ఇటీవలే కేబినేట్‌లో ఆర్డనెన్స్ తెచ్చేందుకు ఆమోదించింది. కొత్తగా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను వేగం చేసింది. అలాగే సన్నబియ్యం, రైతుభరోసా వంటి కార్యక్రమాలు చేసింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేయడంతో అందరి దృష్టి స్థానిక సంస్థలపై పడింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరన్నరపైగా కావడం, పరిషత్‌ల గడువు ముగిసి సంవత్సరం పూర్తవుతుండటంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండి, నిధులు రాక అభివృద్ధి కుంటుపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రిజర్వేషన్లు 50 శాతానికి లోబడి ఉండాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆలస్యమవుతూ వచ్చింది. అయితే తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తుండటం తో ఇప్పుడు అదే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించాలని భావిస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారవుతున్నట్లు తెలుస్తుండగా, రేపో.. మాపో ఆర్డినెన్స్ వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు ఇప్పటికే ఎన్నికలను పూర్తి చేయడానికి మూడు నెలల గడువు ఇవ్వగా.. ఆ లోపే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ప్రస్తుతానికి పంచాయతీలకంటే ముందు పరిషత్ ఎన్నికలే నిర్వహిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధం కాగా.. కావాల్సిన బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, ప్రింటింగ్ కూడా అధికారులు పూర్తిచేసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. మెజారిటీ స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్ల విషయంలో తన నిబద్ధతను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అధికార కాంగ్రెస్ ఇప్పటికే ఎదురుదాడి ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశామని అంటున్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళ్తే.. వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్ధండులైన న్యాయవాదులను నియమిస్తామని సిఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, పెట్టించిన వాళ్లని సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని బీసీ నేతలకు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపైన కాంగ్రెస్ ఎంపీలతోపాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన ఎజెండా కావాలని ఆకాంక్షించారు. అంటే మొత్తంగా మెజార్టీ ప్రజలను తమ బుట్టలో వేసుకోవడానికి కాంగ్రెస్ ఎత్తుగడలు వేసిందనే చెప్పాలి. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి సహా పార్టీ నేతలు విమర్శించారు. బీసీ బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య ఈ రిజర్వేషన్లను సాధించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉండి ఉంటే.. 48 గంటల్లో తాను రిజర్వేషన్ల ను సాధించుకువచ్చేవారమని అంటున్నారు. రిజర్వేషన్ల అంశంపై మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ప్రశ్నించాలని, బీజేపీ నాయకులు తమ నిబద్ధతను చాటుకోవాలని సవాళ్లు విసురు తున్నారు. ఓ రకంగా బిజెపిని ఇరుకున పెట్టాలన్న ఎత్తుగడతో ఇదంతా చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని పంచాయతీరాజ్ చట్టం చేసిందని కూడా బిఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నారు. కవిత ఆనాడు ఎందుకు ఉద్యమించలేదని నిలదీస్తున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తామేనని అంటున్నారు. వంద ఏండ్ల బీసీల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమమని అభివర్ణించారు. ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని గుర్తు చేశారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాది లో పూర్తి పారదర్శకంగా, పక్కాగా కులగణన పూర్తి చేశామని ప్రకటించారు. ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నామని, అసెంబ్లీతోపాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకున్నామని వివరించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహించామని ప్రకటిచుకున్నారు. వ్యక్తులు స్వయంగా తమ వివరాలను డిక్లేర్ చేశారని, కులగణన డేటాను 100 శాతం డిజిటలైజేషన్ చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎవరూ చాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటాను భద్రపరిచామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ కులగణన ఒక బెస్ట్ మోడల్ అని పేర్కొంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి వివిధ పథకాలతో పాటు, బిసి రిజర్వేషన్ల అమలుపైనే కాంగ్రెస్ ఎజెండా సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ దిశగా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్, బిజెపిలు దీనిని అధిగమించి ఎలా సాగుతారన్నది చూడాలి.

## బచావత్ అవార్డు స్ఫూర్తికే విరుద్ధంగా చర్చ



మొదటిపేజీ తరువాయి..

ఆహ్వానించింది. ఈ ఆహ్వాన లేఖలో గోదావరి – బనకచర్ల అనుసంధానంపై ప్రధానంగా చర్చ జరుగుతుందని పేర్కొంది. అయితే దీనిపై తెలంగాణ రాష్ట్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ తాను చర్చించాల్సిన ఎజెండాను కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు పంపింది. తెలంగాణ ప్రభుత్వంకేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు రాసిన లేఖలో బచావత్ అవార్డును ప్రధానంగా ప్రస్తావించింది. బచావత్ అవార్డు నిబంధనల ప్రకారం గోదావరి నదిపై ఏ ప్రాజెక్టుకైనా కొత్తగా నీటి కేటాయింపులు చేయరాదు. ఈ అంశాన్ని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ గుర్తించాలి. బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ పెట్టడం అంటే బచావత్ అవార్డు స్ఫూర్తికే విరుద్ధం. బనకచర్ల ప్రాజెక్టు అనేది ఆంధ్రప్రదేశ్‌లోని నదుల అనుసంధానానికి, నీటి మళ్లింపుకు సంబంధించిన అంశం మాత్రమే. ఇది గోదావరి జలాలకు కాదు, రెండు రాష్ట్రాల నీటి కేటాయింపులకు కాదుసంబంధించిన అంశం. ఇది ఏపీ అంతర్గత వ్యవహారం తప్ప ఇరు రాష్ట్రాలు చర్చించే అంశం కాదు. బనకచర్ల ప్రాజెక్టు చర్చను పక్కన పెట్టి గోదావరి నదికి సంబంధించి రెండు రాష్ట్రాలు చర్చించే అంశాలనే ఎజెండాలో చేర్చాలి. రేపటి సమావేశం ఈ ఎజెండాఆధారంగా జరగాలి. కృష్ణా నదిపై పెండింగ్ ఉన్న ప్రాజెక్టులపై చర్చ జరగాలి. దిండి, పాలమూరు ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలి. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రమే చేపట్టాలి. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీల నీటిని కేటాయించాలి. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మాణంపై చర్చించాలి. పోలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణలోని భద్రాచలం, ఇతర ముంపు ప్రాంతాలకు కలిగే ప్రభావంపై చర్చించాలి. ఈ అంశాలతో తెలంగాణ రాష్ట్రం కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు బనకచర్ల ప్రాజెక్టును ఎజెండాలో చేర్చడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూనే తమ ఎజెండా అంశాలను లేఖ ద్వారా తెలియజేసింది. తెలంగాణ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో రేపటి సమావేశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రెండు రాష్ట్రాల మధ్య జరిగే చర్చలకు అపెక్స్ కౌన్సిల్ ఛైర్మన్‌గా జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ వ్యవహరిస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సభ్యులు. అయితే తెలంగాణ అభ్యంతరాల నడుమ రేపు చర్చ జరుగుతుందా లేదా, ఒకవేళ చర్చించాలని కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్ గానీ, చంద్రబాబు పట్టుబడితే పరిస్థితి ఏంటి? తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆ చర్చలో పాల్గొంటారా లేదా బహిష్కరిస్తారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. లేదా తెలంగాణ రాష్ట్రం రాసిన లేఖలో పేర్కొన్న ఎజెండా ప్రకారం చర్చ జరుగుతుందా? రేపటి సమావేశంలో రెండు రాష్ట్రాల సీఎంల మధ్య ఈ జలవివాదాలపై రాజీ కుదురుతుందా లేక సమస్య ముదురుతుందా అన్న సందేహాలు ఈ లేఖ ద్వారా తలెత్తుతున్నాయి.

## పెట్టుబడులకు నిలయంగా తెలంగాణ



మొదటిపేజీ తరువాయి..

నిర్ణయాలు ఉంటాయని, పారిశ్రామిక పాలసీలు, ఇన్సెంటివ్‌లు, అనుమతులు ఇచ్చే విషయంలో విధానపరమైన నిర్ణయాలను మెరుగుపర్చుకుంటూ ముందుకువెళ్తున్నామని తెలిపారు. ఇంకా మెరుగైన నిర్ణయాలు తీసుకుని దేశంలో పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదిన్నరలోనే దాదాపు రూ.3.28 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు ఆహ్వానించామని, ప్రస్తుతం డేటా సెంటర్లకు హైదరాబాద్ నిలయంగా మారిందని, బయో ఫార్మసీ, ఇతర పరిశ్రమలను ఆకర్షించడంలో ముందుందని తెలిపారు. తెలంగాణకు మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ పోటీ కాదని, ప్రపంచ దేశాలతోనే పోటీ పడాలని చెప్పారు. ప్రపంచంలో ఉన్న అధునాతనమైన విధానాలను, పరిశ్రమలను రాష్ట్రానికి ఆహ్వానించాలన్నారు. దేశ ఎకానమీలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండేలా కార్యాచరణ చేపడుతున్నామన్నారు.

## నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?



మొదటిపేజీ తరువాయి..

ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్యజలవివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాలసీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. ఢిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం



2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు–రాష్ట్రాల తరపున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు–ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు–తెలిసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, –ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది.

ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించు కొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి–బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ ఉంటుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు. పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు సమీపిస్తున్నందున.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, సీఎం ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ముసాయిదాగా పంపించింది. గవర్నర్ ఆమోదం పొందితే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికే-టె-డ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే.

## రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరించారు. గతంలో కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని బీజేపీ చీఫ్ తరపు న్యాయవాది అటాచ్ చేశారు. నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో డిప్యూటీ- సీఎం మల్లు భట్టివిక్రమార్క బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుపైన సంచలన ఆరోపణలు చేశారు. ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీ-ల స్థితిగతులపై మాట్లాడుతూ.. హెచ్‌సీయూ లో విద్యార్థుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రయత్నించారని ఆరోపించారు. బీజేపీ అధిష్ఠానం తెలంగాణ నూతన అధ్యక్షుడిగా రాంచందర్‌రావును ఎంపిక చేయడాన్ని తప్పుపడుతూ.. రోహిత్ వేముల హత్యకు కారకులైనవారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాంచందర్‌రావు నియామకం ఎంత మాత్రం సమంజసం కాదని కామెంట్ చేశారు. దీనికి కౌంటర్‌గా మంగలశారం బీజేపీ చీఫ్ లీగల్ నోటీసులు పంపించారు.

## వాణిజ్య పన్నుల శాఖలో ముగ్గురి బదిలీ

మొదటిపేజీ తరువాయి..

మాదాపూర్ నుంచి గీతకు స్థానభ్రంశం కల్పించింది. వారి స్థానాల్లో ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న జాయింట్ కమిషనర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ వాణిజ్య పన్నుల శాఖ కార్యదర్శి రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో అబిడ్స్ అదనపు కమిషనర్ లావణ్య.. అధికారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు–ఫిర్యాదు అందింది. ఈ వ్యవహారంపై మీడియాలో వచ్చిన కథనాలపై ప్రభుత్వం స్పందించింది. మంగళవారం
ఉదయం నుంచి లావణ్యపై వచ్చిన ఫిర్యాదులు, స్పందించిన వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ హరిత.. అబిడ్స్ డివిజన్‌లో చోటు– చేసుకున్న వ్యవహారంపై ఆరా తీసారు. మరోవైపు వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించారు. దీంతో ఖాళీగా ఉన్న పోస్టులకు బదిలీ చేశారు.

## కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

మొదటిపేజీ తరువాయి..

మురళీధర్ రావుకి సంబంధిం చిన కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్‌రావు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటా యింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు– ఎసిబికి ఫిర్యాదులు వచ్చాయి. వాటి ఆధారంగా ఎసిబి అధికారులు జరిపిన సోదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభిం చినట్లు సమాచారం. ఇలా ఉండగా మాజీ ఇఎన్సీ మురళీధర్ రావును ఇటీవల కాళేశ్వ రం కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మురళీధర్‌రావును అడిగిన ప్రశ్నలకు, తనకు తెలియదని, మర్చిపోయానంటూ సమాధానం చెప్పారు. ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఇఎన్సీ మురళీధర్ రావు పేరును చేర్చించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మురళీధర్‌రావు పదవీవిరమణ పొందగా, ఆ తర్వాత ఆయన పదవీకాలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పొడిగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన కొంతకాలం పాటు– పదవిలో ఉన్నారు. మేడిగడ్డ కుంగిపోయిన ఘటన పై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై ఎసిబి కూడా రంగంలోకి దిగి విచారణ జరిపింది. ఈ క్రమంలో కాళేశ్వ రం ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతిపైన దృష్టిసారించిన ఎసిబి ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేసిన నూనె శ్రీధర్‌లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ఇఎన్సీ మురళీ ధర్ రావు ఇంట్లో సోదాలు నిర్వహించిన ఎసిబి అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన ఉన్నారన్న అభియోగంపై ఆయన్ను తాజాగా అదుపులోకి తీసుకుంది. కాళేశ్వరం, మేడిగడ్డ అవినీతి, అవకతవకలపై ఇప్పటికే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అనేక మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది.

## భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

మొదటిపేజీ తరువాయి..

దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను –టె–స్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి–పుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్‌ఈడీ లైట్లు–, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, –టె–స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500–600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0–96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు–ంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.



# తెలంగాణకు అన్యాయం జరగదు

మొదటిపేజీ తరువాయి..



తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిగిలేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించడమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అదే జరిగితే అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. బీసీ జాబితా నుంచి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తామని చెప్పారు. ముస్లింలకు బిసిల్లో చోటు కల్పించడం కేవలం ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి కాదన్నారు. తెలంగాణలో12 శాతమున్న ముస్లింలకు పంచ శాతం రిజర్వేషన్లను అమలు చేస్తారా.. 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటని ప్రశ్నించారు. అలాగైతే బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమేనని అన్నారు. అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తామని తెలిపారు. బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సీఎం రేవంత్ కు బండి సంజయ్ సూచించారు. బనకచర్ల విషయలో రాజకీయాలకు అతీతంగా సీఎంకు అండగా ఉంటామని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు- చెప్పారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ

## పలు సూచనలు చేస్తూ టిడిపి వినతిపత్రం
## ఢిల్లీలో ఈసీని కలిసిన పార్టీ నేతలు

న్యూఢిల్లీ,జూలై15(సాక్ష్యం): సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు – జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరుగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో దేశ వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించనున్న నేపథ్యంలో సీఈసీకి తెలుగుదేశం పార్టీ 7 సూచనలు చేసింది. దిల్లీలో సీఈసీని కలిసిన తెదేపా నేతల బృందం ఈమేరకు పార్టీ తరఫున వినతిపత్రం అందించింది. ఎస్ఐఆర్‌ను ఏపీలో అమలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధ్రువపత్రాల విషయంతో పాటు- ఓట్ల తొలగింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలపై సందేహాలను లేవనెత్తింది. ఎస్ఐఆర్ వల్ల ఎలాంటి నష్టం వాటిల్లదని, ఎవరి ఓట్లు- తొలగించబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెదేపా నేతలు తెలిపారు. తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, లావు శ్రీకృష్ణదేవరాయలు, కూన రవికుమార్ తదితరులు సీఈసీని కలిసిన వారిలో ఉన్నారు. ఓటర్ల జాబితా ధ్రువీకరణను బలోపేతం



చేయాలని,కాగ్ ఆధ్వర్యంలో ఏడాదికోసారి థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించాలి. ఓటర్ల జాబితా రూపొందించడంలో ఏఐ సాయం తీసుకోవాలని టిడిపి సూచించింది.ఆధార్ సహాయంతో నకిలీ ఎపిక్ నంబర్లను గుర్తించాలని,. ఇంక్ ఆధారిత ధ్రువీకరణ స్థానంలో బయోమెట్రిక్ వెరిఫికేషన్ పక్రియను అమలు చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను భాగస్వాములను చేయాలి. డ్రాఫ్ట్ రోల్స్‌ను ముందస్తుగా బీఎల్ఏలతో పంచుకోవడాన్ని తప్పనిసరి చేయాలని కోరింది. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించి జిల్లాల వారీ డేటాను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటు–లో ఉంచాలి.. దీనివల్ల పారదర్శకతతో పాటు- ప్రజలు సులభంగా చెక్ చేసుకోవచ్చని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్నికల సిబ్బందిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం, జరిమానాలు విధించడం చేయాలి. స్థానిక పరిస్థితుల ప్రభావం ఎన్నికలపై పడకుండా బీఎల్‌వోలు, ఈఆర్వోలను తరచూ మారుస్తుండాలని అన్నారు. వలసదారులు, గిరిజన తెగలకు చెందిన వారు, నిరాశ్రయులైన వారి పేర్లను తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలి. దీనికోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని టిడిపి తెలిపింది. ఓటర్ల జాబితాపై సంప్రదింపులు, పర్యవేక్షణకు ప్రతి నెలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లా, నియోజకవర్గ ఎన్నికల అధికారులు సమావేశాలు నిర్వహించాలనికూడా నేతలు సూచించారు.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

## కాల్పుల్లో చందునాయక్ అక్కడికక్కడే మృతి

హైదరాబాద్,జూలై15(సాక్ష్యం): హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పులు కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు- చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతని కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అప్పై అక్కడి నుంచి దుండగులు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపూరిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు నాయక్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యను స్థానిక నేతలు ఖండించారు.


इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

**బర్కత్‌పుర బ్రాంచ్**
3-4-499 & 3-4-764, బర్కత్‌పుర కమాన్ దగ్గర, బర్కత్‌పుర, హైదరాబాద్-500027.
ఫోన్: 040-27564472, 27568152, 99481 23041

**అనుబంధం- IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి)**

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6)/9(1)*(*ఏదయితో ఉందో దానిని నిలుపుకోవడం) నిబంధనతో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు ఇందుమూలంగా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా, శ్రీసర్వశెట్టి సురేష్ మరియు శ్రీమతి మృదుల సర్వశెట్టి ఫ్లాట్ నం.202, రెండవ అంతస్తు, జి.ఆర్ ప్రెస్టీజ్, ఇం.నం. 2-22-109/1/బి మరియు సి/202, ప్లాట్ నం.: 2, 3, 4, 5, విజయనగర్ కాలనీ, రోడ్ నం-6, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 (రుణగ్రహీత/హామీదారు పేరు మరియు చిరునామా) నుండి ఇండియన్ బ్యాంక్, బర్కత్‌పుర బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న రూ. 30,23,570.00 (రూపాయిలు ముప్పై లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల డెబ్బై మాత్రమే) (14.07.2025 నాటికి) రికవరీ ...

... సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 12024/2015 ద్వారా నమోదు చేయబడిన హైదరాబాద్, మేడ్చల్, జిహెచ్ఎంసి లిమిట్స్ క్రింద, కూకట్‌పల్లి గ్రామం, మండలం మరియు సర్కిల్, విజయనగర్ కాలనీలోని సర్వే నం. 120, ప్లాట్ నంబర్లు: 2, 3, 4 & 5లోని "జిఆర్ ప్రెస్టీజ్" భవనంలో, రెండవ అంతస్తులోని ఫ్లాట్ నంబర్ 202, 1125 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతంతో సహా) బిల్ట్ అప్ ఏరియా మరియు 80 చదరపు అడుగుల స్టిల్ట్ ఫ్లోర్‌లో 22 చదరపు గజాల (మొత్తం 684.66 చదరపు గజాల భూమిలో) కార్ పార్కింగ్ ఏరియాతో భూమి యొక్క అనుపాత వాటాతో కలిపి.
**కాంప్లెక్స్ సరిహద్దులు:** ఉత్తరం: 30'-0" విశాలమైన రోడ్డు, దక్షిణం: 30'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి భూమి, పశ్చిమం: 30'-0" వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ నంబర్ 202 సరిహద్దులు:** ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్.
గమనిక: పైన పేర్కొన్న ఆస్తిని మెస్సర్స్ ఆవిర్భావ ఇన్‌ఫ్రాటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ WC లిమిట్స్ అకౌంట్ నంబర్: 6601786779, 14/07/2025 నాటికి బకాయి ఉన్న బ్యాలెన్స్ రూ.1,63,00,296 /- (రూపాయలు ఒక కోటి అరవై మూడు లక్షల రెండు వందల తొంభై ఆరు మాత్రమే) 15.07.2025 నుండి ముస్ముందు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలతో సహా.

| | |
|---|---|
| ప్రాపర్టీ మీద ఎన్‌కంబ్రెన్స్, ఏవైనా | NIL |
| రిజర్వ్ ధర | రూ. 54,90,000.00 (యాభై నాలుగు లక్షల తొంభై వేలు మాత్రమే) |
| ఇఎండి అమౌంట్ | రూ. 5,49,000.00 (రూపాయలు ఐదు లక్షల నలభై తొమ్మిది వేలు మాత్రమే) |
| బిడ్ ఇంక్రిమెంటల్ అమౌంట్ | రూ. 10,000/- |
| ఇ-వేలం తేదీ మరియు సమయం | 20.08.2025 సమయం: ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5.00 గం॥లు |
| ప్రాపర్టీ ఐడి నం. | IDIB6585857421 |

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://www.baanknet.com)ని సందర్శించాలి, సాంకేతిక సహాయం కోసం దయచేసి 8291220220కు కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.comకు ఇమెయిల్ చేయండి.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సందర్శించండి: https://www.baanknet.com మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి మెసర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రై. లిమిటెడ్, సంప్రదింపు నంబర్ 8291220220ను సంప్రదించండి. https://baanknet.comతో వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించడం జరుగుతుంది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 15.07.2025
అధీకృత అధికారి
శ్రీ ఉమేష్ కుమార్ సింగ్
చీఫ్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్

సంప్రదించాల్సిన వ్యక్తి: 1. శ్రీ ఉమేష్ కుమార్ సింగ్ - అధీకృత అధికారి - 9948123054
2. శ్రీమతి జె. సంగీత - బ్రాంచ్ మేనేజర్/బర్కత్‌పుర - 9948123041


# ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

మొదటిపేజీ తరువాయి..

క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం–4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు.అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు.
కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం–4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ–విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. యాక్సియం–4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఐఎస్ఎస్ వెళ్లి క్షేమంగా తిరిగి వచ్చారు. 18 రోజుల పాటు ఆయన అంతరిక్షంలో గడిపారు. దీనిపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో స్పందించింది. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో శుక్లా సొంతం చేసుకున్న అనుభవం గగన్‌యాన్ మిషన్‌కు ఎంతో కీలకం కానుందని ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ ఎం దేశాయ్ అభిప్రాయపడ్డారు. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ.. ఈ యాత్ర విజయంతో రోదసిరంగంలో భారత్ శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకుంది.
ఇది యావత్ ప్రపంచానికి గర్వకారణం. ఈ క్షణం భారత్‌కు మాత్రం అత్యంత ప్రత్యేకమైనదని హర్షం వ్యక్తంచేశారు.
ఇదిలా ఉంటే.. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. భారత అంతరిక్ష కార్యక్రమాల్లో ఇది కీలకం కానుంది. ఈ క్రమంలో చేపడుతున్న పరీక్షలు విజయవంతం అవుతున్నాయి. ఈ గగన్‌యాన్ ప్రాజెక్టు ప్రపంచ అంతరిక్ష రంగంలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేయనుంది. గగన్‌యాన్ యాత్రను 2027 తొలి త్రైమాసికంలో చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ఇటీవల వెల్లడించారు. రోదసిలో 18 రోజులు గడిపి, మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిన శుక్లా బృందం.. మంగళవారం మధ్యాహ్నం 3.01కి కాలిఫోర్నియా సముద్ర తీరంలో దిగింది. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం–4 కమాండర్ పెగ్గీ విట్సన్ పేర్కొన్నారు.





**FEDBANK FINANCIAL SEVICES ITD.**
FEDBANK FINANCIAL SERVICES LIMITED
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం. 1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం. 71 ఎ, పోవై, పాస్పోలి, ముంబై 400087

డిమాండ్ నోటీసు: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") ప్రకారం నిబంధనల ప్రకారం.

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా కింద సంతకం చేసిన వ్యక్తి చట్టం కింద మరియు చట్టంలోని సెక్షన్ 13 (12) కింద రూల్ 3 తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, చట్టంలోని సెక్షన్ 13 (2) కింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు, ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు(ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీత(లు) కోరడం జరిగింది. రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సేవను తప్పించుకుంటున్నారని/తప్పుకుంటున్నారని దిగువ సంతకందారు చేసిన వ్యక్తి సహేతుకంగా నమ్ముతున్నారు. కాబట్టి నోటీసు సేవ నిబంధనల ప్రకారం అటాచ్ చేయడం మరియు ప్రచురించడం ద్వారా అమలు చేయబడుతోంది. డిమాండ్ నోటీసు(లు)లోని విషయాలు ఇక్కడ క్రింద పేర్కొనబడ్డాయి:

| LAN / రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) / హామీదారు(లు) / చిరునామా |
|---|
| LAN: FEDKKPSTL0532015. 1. శ్రీ మదాసు రవి తండ్రి మాదాసు పెద్ద యాదయ్య (రుణగ్రహీత మరియు డిసీజ్‌డ్) 2. శ్రీమతి మదాసు అనిత భర్త మాదాసు రవి (సహ-రుణగ్రహీత / హామీదారు మరియు మరణించిన రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసుడు) ఇం.నం.11-11/9, ఇర్విన్ గ్రామం, పోచంపల్లి, మడుగుల్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-509321. డిమాండ్ నోటీసు తేదీ & అమౌంట్: 08-07-2025. రూ. 22,04,718.00/- (రూపాయలు ఇరవై రెండు లక్షలు నాలుగు వేల ఏడు వందల పద్దెనిమిది మాత్రమే) 29-04-2025 నాటికి \| NPA తేదీ 05-12-2024. ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా: ఇబ్రహీంపట్నం, మాడ్గుల్ మండలం, ఇర్విన్ గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద ఉన్న ఇంటి నం. 11-11/9, వైశాల్యం: 242 చదరపు గజాలు లేదా 202.34 చదరపు మీటర్లకు సమానం, ప్లింత్ ఏరియా: 100 చదరపు ACCతో సరిహద్దు: తూర్పు: పాలకుర్ల పెద్దయ్య ఇల్లు పడమర: 14'-0 వైడ్ రోడ్ ఉత్తరం: రోడ్ దక్షిణం: రోడ్ |

రుణగ్రహీతలు డిమాండ్ నోటీసు(లు) పాటించాలని మరియు దానిపై మరియు ఇక్కడ పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రచురణ తేదీ నుండి వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు వ్యయాలతో పాటు చెల్లింపు రియలైజ్ అయ్యే తేదీ వరకు చెల్లించాలని ఇందుమూలంగా కోరుతున్నాము.. FEDFINA ఒక సెక్యూర్డ్ క్రెడిటర్ అని మరియు రుణగ్రహీతలు పొందిన రుణ సౌకర్యం అనేది స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణం అని రుణగ్రహీతలు గమనించాలి. నిర్ణీత సమయంలోపు రుణగ్రహీతలు తమ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించడంలో విఫలమైతే, FEDFINA చట్టంలోని సెక్షన్ 13(4) కింద సెక్యూర్డ్ ... ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విక్రయించిన తర్వాత, తనఖా పెట్టిన ఆస్తుల విలువ FEDFINAకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే, మిగిలిన బకాయిలను తిరిగి పొందడానికి ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా FEDFINAకు ఉంది. ఈ పరిహారం ఏదైనా ఇతర చట్టం కింద FEDFINAకు అందుబాటులో ఉన్న అన్ని ఇతర పరిష్కారాల నుండి అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13(8) మరియు చట్టంలోని సెక్షన్ 13(13) వైపు రుణగ్రహీతల దృష్టి సారించాలని కోరుతున్నాము, దీని ద్వారా రుణగ్రహీతలు FEDFINA యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను డిస్పోజింగ్ లేదా వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపార కోర్సులో కాకుండా) ఏదైనా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను బదిలీ చేయకుండా నిరోధించబడ్డారు/నిషేధించబడ్డారు మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద అందుబాటులో ఉంది మరియు రుణగ్రహీతలు కోరుకుంటే, సాధారణ కార్యాలయ సమయాల్లో ఏదైనా పని దినంలో దిగువ సంతకందారు నుండి దానిని తీసుకోవచ్చు.

తేదీ: 16.07.2025. స్థలం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్



**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి, డా. ఎన్.వి. రమేష్ కాంప్లెక్స్, 13-1, 54, మెయిన్ రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001
బ్రాంచ్ ఆఫీస్: గ్రౌండ్ ఫ్లోర్, డి.నం: 11-28, షాప్: 17, 18,19, 20, సిద్దప్ప రోడ్, బృందావన్ కాలనీ, శంషాబాద్, హైదరాబాద్, తెలంగాణ-501218

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | సిహెచ్ ఎన్ సాయిరాం (రుణగ్రహీత) ... LAN No. LHKKN00001524100 | ఫ్లాట్ నం. టి5 9వ డి.నం. 7 9 3 20 స్ట్రీట్ సుచి ఎన్‌క్లేవ్ ... | రూ. 9,50, 186.82/- జూలై 09, 2025 | రూ. 9,98, 325/- రూ. 99, 833/- | జూలై 24 2025 | జూలై 31, 2025 | జూలై 30, 2025 | ఫిజికల్ స్వాధీనం |
| 2. | ... LAN No. LHSEC00001514107 & LHSEC00001514440 | ... | రూ. 46,94, 912.00/- జూలై 12, 2025 | రూ. 55,34, 136/- రూ. 5,53, 414/- | ఆగస్టు 11, 2025 | ఆగస్టు 18, 2025 | ఆగస్టు 16, 2025 | సింబాలిక్ స్వాధీనం |

తేదీ : జూలై 16, 2025
ప్రదేశం : తూర్పు గోదావరి, హైదరాబాద్
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106



**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

**ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు**

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | ఈదుపల బొజ్జి (రుణగ్రహీత) బొజ్జి ... Lan No. LHHEC00001562736 | ఇం.నెం.2-3-602/3/22 ... | రూ. 1,77,95, 688/- జూలై 12, 2025 | రూ. 1,47,00 000/- రూ. 14,70, 000/- | జూలై 24, 2025 | జూలై 31, 2025 | జూలై 30, 2025 | సింబాలిక్ స్వాధీనం |

తేదీ : జూలై 16, 2025
ప్రదేశం : హైదరాబాద్
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106



**ఐబిసి, 2016 క్రింద అమ్మకపు నోటీసు**

**సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (ఇన్‌లిక్విడేషన్)**
CIN -U27100TG2007PLC056809
లిక్విడేటర్ కార్యాలయం: # 6-3-249/6, "అల్కాజార్ ప్లాజా & టవర్స్", రోడ్ నెం. 1, బంజారా హిల్స్, హైదరాబాద్ 500 034, ఇమెయిల్ - cirp.sbil@gmail.com

మెస్సర్స్ సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (ఇన్‌లిక్విడేషన్) లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన CIN-U27100TG2007PLC056809 కలిగిన ఈ క్రింది ఆస్తులు మరియు ఆస్తులను లిక్విడేటర్ ద్వారా ఇ-వేలం ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"**, నో రీకోర్స్ ప్రకారం క్రింద ఇవ్వబడిన పట్టికలో పేర్కొన్న వివరాల ప్రకారం ఆప్షన్ A లేదా ఆప్షన్ B లేదా ఆప్షన్ C లేదా ఆప్షన్ D కొరకు అమ్మకానికి ఉంచడం జరిగింది.
**వేలం తేదీ మరియు సమయం: 10.08.2025 ఆదివారం IST ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు మరియు లేదా 11.08.2025 సోమవారం IST ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు మరియు లేదా 12.08.2025 మంగళవారం IST ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు లేదా 13.08.2025 బుధవారం IST ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు**

| వివరణ | రిజర్వ్ ధర (రూ.) | ఇఎండి (తిరిగి చెల్లించదగినది) (రూ.) | బిడ్ ఇంక్రిమెంట్ అమౌంట్ (రూ) |
|---|---|---|---|
| **Option A** వేలం తేదీ మరియు సమయం: 10.08.2025 ఆదివారం IST ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు | | | |
| IBBI (లిక్విడేషన్ ప్రాసెస్) నిబంధనలు, 2016 యొక్క రెగ్యులేషన్ 32A మరియు 33(1) తో చదవబడిన రెగ్యులేషన్ 32(e) ప్రకారం కంపెనీ అమ్మకం గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన. | 2,95,24,500 | 29,52,450 | 1,00,000 |
| **Option B** వేలం తేదీ మరియు సమయం: 11.08.2025 సోమవారం IST ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు | | | |
| IBBI (లిక్విడేషన్ ప్రాసెస్) నిబంధనలు, రెగ్యులేషన్ 32A మరియు 33(1) తో చదవబడిన రెగ్యులేషన్ 32(f) ప్రకారం కార్పొరేట్ రుణగ్రహీత వ్యాపారాన్ని అమ్మకం గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన | 2,95,24,500 | 29,52,450 | 1,00,000 |
| **Option C** వేలం తేదీ మరియు సమయం: 12.08.2025 మంగళవారం IST ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు | | | |
| భూమి: నాగర్జుపల్లి గ్రామంలో 9.67 ఎకరాలు (పారిశ్రామిక భూమి) మార్టూరు మండలం, ప్రకాశం జిల్లా డాక్యుమెంట్ ప్రకారం కానీ ఇప్పుడు అది బాపట జిల్లాలో ఉంది. | 2,49,31,800 | 24,93,180 | 1,00,000 |
| **Option D** వేలం తేదీ మరియు సమయం: 13.08.2025 బుధవారం IST ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు | | | |
| భూమి కాకుండా (ఆర్థిక ఆస్తులు మరియు కనిపించని ఆస్తులు) | 45,92,700 | 4,59,270 | 50,000 |

1. ఈ-వేలం దిగువ సంతకందారు ద్వారా ఈ-వేలం ప్లాట్‌ఫామ్ https://ibbi.baanknet.com ద్వారా జరుగుతుంది (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో).
2. వేలం **'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా, ఉన్నది ఉన్నట్లుగా మరియు ఏదయితే ఉందో అది"** "ఎటువంటి రికోర్స్ లేకుండా" ఉంటుంది.
3. EMDని ఎలక్ట్రానిక్ ప్లాట్‌ఫామ్ ద్వారా మాత్రమే చెల్లించాలి.
4. బిడ్‌ను సూచించిన ఫార్మాట్‌లో మాత్రమే ఆన్‌లైన్ మోడ్‌లో సమర్పించాలి. బిడ్ ఫారమ్‌ను https://ibbi.baanknet.com వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
5. ఈఎండీ మరియు టెండర్ పత్రాల సమర్పణకు చివరి తేదీ & సమయం **08.08.2025, 09.08.2025, 10.08.2025 &11.08.2025న సా॥ 05:00 గం॥లు**
6. ఆప్షన్ A కోసం మొదటి వేలం నిర్వహించబడుతుంది: ఆప్షన్ A కోసం బిడ్డర్లు లేకుంటే, ఆప్షన్ B కోసం బిడ్‌లు అనుమతించబడతాయి, ఆప్షన్ B కోసం బిడ్డర్లు లేకుంటే, ఆప్షన్ C కోసం బిడ్‌లు అనుమతించబడతాయి, ...

ప్రదేశం: హైదరాబాద్
తేది : 15.07.2025
Reg.No.IBBI/IPA-001/IP-POO520/2017-18/10945
Email: cirp.sbil@gmail.com



**MANAPPURAM HOME FINANCE LTD.**
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PLC039179

**డిమాండ్ నోటీసు**

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1. | శ్రీరామ్ అఖిల శ్రీరామ్ బాలరాజు వలుస సురేష్ /NHL01090026919/ కరీంనగర్ | బి వై నగర్, సిరిసిల్ల టౌన్ మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, పి.ఓ. సిరిసిల్ల, కరీంనగర్, తెలంగాణ, పిన్: 505301 వద్ద ఇంటి నం. 12-2-17/1, విస్తీర్ణం 66.88 చ.మీటర్లకు సమానమైన (ప్లింత్ ఏరియా జి.ఎఫ్ 388.50 చ. అడుగులు & ఎఫ్ఎఫ్ 388.50 చ. అడుగులు) 80 చ. గజాలలోని మొత్తం. తూర్పు- మేడిచెర్ల రమేష్ ఇం.నం. 12-2-18, పడమర: శ్రీరాం దేవదాస్ యొక్క ఇం.నం. 12-2-17, దక్షిణం: 21 ఫీట్ రోడ్, ఉత్తరం: ఆర్ వెంకటేష్ ఇం.నం. 12-1-36 | 12-06-2025 | 16-06-2025 & రూ. 975604/- |
| 2 | సుంకపాక రాజమణి సుంకపాక అజయ్ /MHL01090031497/ కరీంనగర్ | విలాసాగర్ గ్రామం, బోయిన్‌పల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, పి.ఓ. విలాసాగర్, తెలంగాణ, పిన్: 505524 వద్ద ఇంటి డోర్ నం. 741/ఎ, ఆర్‌సిసి ప్రూఫ్ ప్లింత్ ఏరియా 300 చ. అడుగుల, ఏరియా 242. చ.గజాలలోని మొత్తం. తూర్పు: రోడ్, సుంకపాక లింగయ్య & సుంకపాక రాజమ్మ ఇల్లు, పడమర: సుంకపాక లక్ష్మణ్ బహిరంగ స్థలం, దక్షిణం: సుంకపాక దేవయ్య, ఉత్తరం: డాగు ముత్తయ్య ఇల్లు | 12-06-2025 | 16-06-2025 & రూ. 531042/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం u/s 13(4)ని MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి. SARFAESI చట్టం యొక్క S- 13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

తేది: 16 జూలై 2025 | ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## మున్సిపల్ డ్రైవర్లకు వాటర్ మెన్ లకు ఆపరేటర్లకు జీతాలు పెంచాలి

మున్సిపల్ డ్రైవర్స్ వాటర్ మెన్ లకు ఆపరేటర్లకు జీతాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి కమిషనర్ జగ్జీవన్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది
నారాయణఖేడ్ జూలై 15( సాక్ష్యం న్యూస్ )
ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖే డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో డ్రైవర్స్ గా పనిచేస్తున్న కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుండి సేవలందిస్తున్నారు. తక్కువ వేతనంతో పనిచేస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరల వలన కుటుంబాలు




గడవడం కష్టంగా ఉంది. జీవో 60,63 ప్రకారం డ్రైవర్స్, వాటర్ మెన్ లకు ఆపరేటర్లకు, ఎలక్ట్రిషన్ మరియు కార్మికులకు వేతనాలు పెంచాలి. జనాభాను దృష్టిలో పెట్టుకొని కార్మికుల సంఖ్యను పెంచి కార్మికులపై పని భారం తగ్గించి వారి కుటుంబాలను ఆదుకోవాలని నారాయణఖేడ్ సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుంది. లేదంటే కార్మికుల ను ఐక్యం చేసి పోరాటలకు సిద్ధమవుతామని అన్నారు సిఐటియు మున్సిపాల్ యూనియన్ నాయకులు రవి నాగయ్య కుమార్ నారాయణ గోపాల్ ఆదాం ప్రవీణ్ అంబయ్య దిలీప్ సంఘయ్య తుక్కరాం తదితరులున్నారు

## ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ ఆర్థిక సహకార చెక్కుల పంపిణీ

అల్వాల్ సర్కిల్ జూలై 15 (సాక్ష్యం న్యూస్)

అల్వాల్ సర్కిల్ టెంపుల్
ఆషాడ మాస బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం దేవాలయములకు ఆర్థిక సహకార చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని టెంపుల్ అల్వాల్ లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించారు. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని చెక్కుల పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆలయ పండితులు ముఖ్య అతిథులకు వేదమంత్రాలతో స్వాగతం పలికారు శాలువాలతో సత్కరించారు, ఆశీర్వదించారు.
కార్యక్రమంలో బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య తీవ్ర ఉద్రతల వలన చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని అర్థాంతంగా ముగించారు.
అల్వాల్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.

## రస భాసగా మారిన బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమం

అల్వాల్ సర్కిల్ జూలై 15 (సాక్ష్యం న్యూస్)

అల్వాల్ సర్కిల్ లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. కాంగ్రెస్ కార్యకర్తలు గుండాలుగా మారి దౌర్జన్యం ప్రదర్శించి, ఆడ మగ తేడా తెలియకుండా ప్రవర్తించి పలుకలేని మాటలతో దుర్భాషలాడుతూ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై మహిళా కార్పొరేటర్లు శాంతి



శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్ పై, బిఆర్ఎస్ పార్టీ నాయకులపై పోలీసుల సమక్షంలోనే జూలూమ్ ప్రదర్శించారు. ఈ సమావేశానికి ఇన్చార్జిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రేక్షక పాత్ర వహించి కొంతమంది ఆలయ కమిటీ సభ్యులకు చెక్కులు అందజేయగానే. గొడవకు దిగడం దౌర్భాగ్యం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ భర్త మేకల రాము యాదవ్ పై కాంగ్రెస్ నేత లక్ష్మీకాంత్ రెడ్డి దౌర్జన్యానికి పాల్పడ్డారు. ప్రోటోకాల్ పాటించకపోవడం అమానుషమని అనంతరం అల్వాల్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసిన మేకల రాము యాదవ్ , కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్. మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ , మురుగేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి జేఏసీ వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, జీకే హనుమంతరావు, లడ్డు నరేందర్ రెడ్డి, చిన్న యాదవ్, చిందం శ్రీనివాస్, శివ గౌడ్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్ శోభన్, ఢిల్లీ పరమేష్, శరణగిరి, పవన్ ప్రశాంత్ రెడ్డి రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాల నిర్మాణమే దోపిడి నివారణకు మార్గం

### ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

వరంగల్ జులై15 ( సాక్ష్యం న్యూస్ ) :
పాలకుల విధానాలతో ప్రజల మధ్యన అసమానతలు పెరిగి దోపిడీకి గురవుతున్నారని అందుకు ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా ప్రజా ఉద్యమాల నిర్మాణమే ఏకైక పరిష్కారమని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. మాలోత్ సాగర్, ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి కుటుంబాల కార్యకర్తలు ప్రజలు ఎంసిపిఐ(యు) పార్టీలో జాతీయ రాష్ట్ర జిల్లా కార్యదర్శులు మద్ది కాయల అశోక్ ఓంకార్ గాదగోని రవి పెద్దారపు రమేష్ ల సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన శంభునిపేటలోని ఆర్ఆర్ గార్డెన్లో జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మద్ది కాయల అశోక్ ఓంకార్ ప్రసంగిస్తూ కమ్యూనిస్టులను, ప్రజా ఉద్యమాలను బలహీనపర్చాలని పాలకులు అన్ని విధాల కుట్రలు చేస్తున్నారని నిర్బంధాలను ప్రయోగించి కుట్ర కేసులు పెడుతున్నారన్నారు. సమాజంలో దోపిడి ఉన్నంతకాలం ఎర్రజెండా ఉద్యమాలు ఉంటాయని ఎంత అణగదొక్కితే అంతకు రెట్టింపు స్థితిలో బలపడతాయని అయితే దోపిడి వర్గాలకు ఉన్న ఐక్యత కమ్యూనిస్టుల మధ్యన లేకపోవడం పాలకులకు ఒక వరంగా మారింది అన్నారు. సమాజంలోని సంపద అందరికీ సమానంగా దక్కేలా శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా కమ్యూనిస్టులు సామాజిక తరగతులు ప్రజా సంఘాలు ఐక్యంగా




ప్రజా ఉద్యమాలను నిర్మిస్తే తప్ప ప్రత్యామ్నాయం లేదన్నారు. ఈ క్రమంలో ఎంసిపిఐ(యు) కమ్యూనిస్టులు ఐక్యతకు శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నదని కార్యకర్తల్లో బలహీనతలను లోటుపాట్లను సరిచేసి సరైన దృక్పథంతో ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలపై భారాలు వేయడమే పనిగా పనిచేస్తున్నాయని ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రభుత్వ భూములకు సైతం పట్టాలు ఇండ్లు కనీస సౌకర్యాలు కల్పించకుండా తమ స్వార్ధ ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా పోరాటాలే పేద ప్రజల సమస్యలు పరిష్కారం చూపాయని అన్నారు. పార్టీలో చేరిన ముఖ్య నాయకులు మాలోత్ ప్రత్యూష గణిపాక ఓదేలు మహమ్మద్ అబ్బు తాటికాయల రత్నం సింగారపు దాసు మాధవి మీరు నిసా రామస్వామి రమేష్ లక్ష్మణ్ ఆశా




బేగం అనిల్ సుభాష్ కుమార్ కోటేశ్వర్ యాకయ్య బాబు రాజు రఘుపతి స్వప్న కళ లావణ్య రేణుక ముంతాజ్ ఉమాదేవి తదితరులతోపాటు వెయ్యి మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వం వల్లపు ఉపేందర్ రెడ్డి గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి నర్ర ప్రతాప్ కన్నం వెంకన్న వంగల రాగసుద కనకం సంధ్య మాస్ సావిత్రి గడ్డం నాగార్జున కర్ర రాజిరెడ్డి సుంచు జగదీశ్వర్ నాగెల్లీ కొమురయ్య కొత్తకొండ రాజమౌళి మహమ్మద్ ఇస్మాయిల్ లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## దౌలత్ నగర్ గ్రామకంతం భూమి కబ్జా నిరాధారం

### కోర్టు తీర్పు అనుసరించ సర్వహక్కులు వేణుగోపాల్ కుటుంబ సభ్యులకే

పర్వతగిరి ,జూలై 15 ( సాక్ష్యం న్యూస్ ప్రతినిధి ):

పర్వతగిరి మండల పరిధిలోని దౌలత్ నగర్ గ్రామంలోని గ్రామకంతం భూమిని కబ్జా చేశారని నిరాధారమైనటువంటి ఆరోపణలు చేయడం సభబు కాదని చిదురాల వేణుగోపాల్ అన్నారు. ఈసందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ 2018లో ఈ భూమి గ్రామకంతం అయినప్పటికీ 1970లోనే ఖరీదు చేయబడినట్టుగా నిరూపితం కావడం వలన జిల్లా కోర్టు దీనిపైన సదరు భూమిపై సర్వహక్కులు చిదురాల వేణుగోపాల్ కుటుంబ సభ్యులకి ఉందని కోర్టు తీర్పునివ్వడం జరిగిందని తెలిపారు. కోర్టు తీర్పు డాక్యుమెంట్స్, కోర్టు తీర్పును ఆధారంగా 2019లో జారీ చేయబడిన పోలీస్ ప్రొటెక్షన్ కాఫీ అందజేయడం జరిగింది
గ్రామ కంతం పేరుతో ఉన్నంత మాత్రాన అది ప్రభుత్వ భూమి కాదు అని 1993లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ ఆధ్వర్యంలో తహసిల్దారు ఇచ్చిన నివేదికను ఆధారంగా కోర్టులో సరైన తీర్పు ఇవ్వబడిందని తెలియజేసారు. 40 సంవత్సరాలుగా చెల్లిస్తున్న భూమి శిస్తు రసీదులు మరియు 1970లో కాంపౌండ్ వాల్ తో కాంపౌండ్ వాల్ తో సహా ఖరీదు చేసిన ఖరీదు పత్రం మరియు 1993లో తహశీల్దార్ నివేదిక , భూమిశిస్తూ రసీదులు ఆధారంగా



చేసుకుని అట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ చేయడానికి ఎటువంటి అభ్యంతరాలు ఉండవని కోర్టు తీర్పులో స్పష్టంగా పొందుపరచబడింది .అనుగుణంగానే మా కుటుంబ సభ్యుల అందరి ఆమోదంతో, మండల పరిధిలోని కల్లెడ వాస్తవ్యుడైన సంపెల్లి వెంకటేశ్వరరావు కొనుగోలు చేయగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లో కూడా కోర్టు తీర్పును అనుసరించి ఆ భూమి గ్రామ కంతం భూమిగానే స్పష్టం చేయడం జరిగిందన్నారు. గ్రామకంతం పేరుతో ఉన్నంత మాత్రాన అది ప్రభుత్వ భూమి కాదని వాటిని దశాబ్దాల కాలంగా న్యాయబద్ధంగా ఖరీదు చేసినట్లయితే దానిని చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ప్రభుత్వ జీవో ని అనుసరించే కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని తెలియజేసారు. అదేవిధంగా భూమి శిస్తు రసీదులలో కూడా సర్వే నంబర్ స్థానంలో 1993లో తాసిల్దార్ గారి నివేదికను అనుసరించి గ్రామకంతం అని పేర్కొనడం జరిగింది. సదరు భూమి మొత్తము మూడు ఎకరాల ఏడు గంటలు కాగా, అందులో మూడు ఎకరాల మూడు గుంటలు గ్రామకంతం పేరుతో రెవెన్యూ రికార్డుల్లో ఉందని మిగతా నాలుగు గంటల భూమి సర్వే నెంబర్ 424లో ఉందని తెలిపారు. పూర్తి విషయాలు తెలియకుండా తప్పుదోవ పట్టించడం కోర్టు తీర్పుని అతిక్రమించడం అవుతుందన్నారు. నిరాధారమైన ఆరోపణలతో స్థానిక అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో అందులోని ప్లాట్లు కొన్నవారికి ఆందోళన కలిగించే విధంగా ప్రవర్తించడం దుర్మార్గమని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

## భూ వివాదంలో వ్యక్తిపై దాడి...

### కాంగ్రెస్ నాయకుని పై అట్రాసిటీ కేసు నమోదు.!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
భూ వివాదంలో దాడి చేసిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ్వంపేట మండల పరిధిలోని దొంతి



గ్రామానికి చెందిన జంగం స్వామి భూమిని అదే గ్రామానికి చెందిన భావన గారి శ్రీనివాస్ కబ్జా చేసి, పొలంలో నాటు వేసిన శ్రీనివాస్ ని నా పొలంలో నాటు ఎందుకు వేశావని ప్రశ్నించగా జంగం స్వామిని కులం పేరుతో బూతు మాటలు తిట్టి కట్టెలతో దాడి చేసి, రక్తం వచ్చే విధంగా దాడి చేశారని జంగం స్వామి ఫిర్యాదు మేరకు భావనగారి శ్రీనివాస్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. ఇదే భూమిలో మరొకరిపై కేసు నమోదు దొంతి గ్రామంలో భూ వివాదంలో దాడి చేశారని దొంతి గ్రామం చెందిన భావన గారి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివశంకర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

## జాబ్ మేళ లో ఎంపికైన వారికి నియామక పత్రాలు:

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జూలై. 15 (సాక్ష్యం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీ రైతు మిత్ర ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మహబూబాబాద్ కంపెనీలో ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 02.07.2025 న నిర్వహించిన జాబ్ మేళాలో (52) మంది అభ్యర్థులు పాల్గొనగా అందులో (23) మంది ఎంపికయ్యార ని జిల్లా ఉపాధి అధికారి శ్రీమతి టి.రజితతెలిపారు.



ఎంపికైన అభ్యర్దులకు మంగళవారం కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి శాఖ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ, జనరల్ మేనేజర్ శ్రీమన్నారాయణ ముఖ్య అతిదిగా విచ్చేసి నియామక పత్రాలను అందజేశారు. శ్రీ రైతు మిత్ర ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మహబూబాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఎంపికైన వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు.
ఈ కార్యక్రమం లో కంపెని జిల్లా మేనేజర్ మమత, జిల్లా ఉపాధి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ,సహకార శాఖ సొసైటీల సీఈవోలు, మండల వ్యవసాయ అధికారులతో యూరియా ఫర్టిలైజర్స్ పై సమీక్షా సమావేశం నిర్వహించిన :: అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 15 (సాక్ష్యం న్యూస్)

మహబూబాబాద్ కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ సీఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులకు జిల్లాలోని యూరియా ,ఫర్టిలైజర్స్ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోసమీక్షా సమావేశం నిర్వహించారు,
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, రుణమాఫీ, తదితర పథకాల ద్వారా రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు ,జిల్లాలోని (18) మండలాలకు సరిపడా ఎరువులు, 7346, మెట్రిక్ టన్నుల యూరియా, సీడ్స్, ఫర్టిలైజర్ , కావలసిన అన్ని సిద్ధంగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు,
కల్తీ ఎరువులు అమ్మితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని క్రమం తప్పకుండా ప్రత్యేక బృందాలు తనిఖీ నిర్వహించాలని సూచించారు, డిమాండ్ కు అనుగుణంగా యూరియా ఇతర ఫర్టిలైజర్స్ సిద్ధంగా ఉ ంచుకోవాలన్నారు,



సొసైటీల ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్క రైతుకు ఎరువుల పంపిణీ చేయాలని సూచించారు, రైతులతో వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు,
ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్స్ మురళి, విజయ్ చందర్, అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాలలో జిల్లా వైద్యాదికారి సుడిగాలి పర్యటన.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిజూలై. 15 (సాక్ష్యం న్యూస్)

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఏజెన్సీ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు.
మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఏజెన్సీ ప్రాంతంలోని కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దుబ్బగూడం, కామారం,మర్రిగూడెం, కోమట్ల గూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.
సిబ్బంది యొక్క రికార్డులను పరిశీలించి తగిన సూచనలు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్లో ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించే కార్యక్రమాలను క్షేత్రస్థాయి సిబ్బంది



కల్పించాలని వారికి అవసరమైన సలహాలు సూచనలను ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే ప్రజలకు కీటక జనిత వ్యాధుల పైన అవగాహన కల్పించి ఒకవేళ ఎవరికైనా మలేరియా, డెంగ్యూ, పాజిటివ్ నిర్ధారణ అయితే వారికి పూర్తిస్థాయి చికిత్స అందించలని ఆయన తెలిపారు. అంతేకాకుండా అసంక్రమణ వ్యాధుల పైన 30 సంవత్సరములు దాటిన వారందరికీ రక్తపోటు,షుగర్ వ్యాధుల పైన స్క్రీనింగ్ చేసి ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితే వారికి క్రమం తప్పకుండా మందులను అందించాలని ఆయన పేర్కొన్నారు, ఆయుష్మాన్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి లు గ్రామాలలో క్యాంపులను ఏర్పాటు చేసి ఆర్డిటి పరీక్షలను నిర్వహించాలని తెలిపారు.
అనంతరం కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిన్నటి దినము ప్రసవించిన బాలింత రాలు యొక్క ప్రసవానంతరం తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను అందించారు.
ఈ కార్యక్రమంలో కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, సబ్



యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సూపర్వైజర్ రత్నకుమారి స్థానిక ఎమ్మెల్యే హెచ్. పి. లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేసి స్ఫూర్తిదాయకంగా నిలిచిన కుటుంబం


చిట్యాల జూలై 15 (సాక్ష్యం): చిట్యాల పట్టణానికి చెందిన డోనూరి బుచ్చి రెడ్డి ( 75) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే చిట్యాల లయన్స్ క్లబ్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని ఓదార్చి, నేత్రదానం పై అవగాహన కల్పించారు. వారి ప్రేరణతో స్పందించిన కుటుంబ సభ్యులు మానవ సేవలో



భాగంగా బుచ్చిరెడ్డి నేత్రాలను దానం చేయాలని అంగీకరించారు.తర్వాత వైద్య బృందం సహకారంతో మృతుని నేత్రాలను సురక్షితంగా సేకరించారు. నేత్రదానం ద్వారా ఇద్దరికి కంటి వెలుగు లభిస్తుందని పేర్కొన్న లయన్స్ క్లబ్ సభ్యులు, ఇది ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహ్మాగౌడ్, కోశాధికారి కోల్లోజు శ్రీకాంత్, సభ్యులు వరకాంతం బాస్కర్ రెడ్డి, జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులు డోనూరి జితేందర్ రెడ్డి, పావని, విజయ నర్సింహ్మారెడ్డి, పూజిత రెడ్డి పాల్గొన్నారు.

## మీ సేవ ల పై అధికారులు దాడులు

కోదాడ జులై 15: (సాక్ష్యం) పట్టణంలోని మీసేవ ల పై అధికారులు మంగళవారం అధికారి ఎండి గఫూర్ దాడులు నిర్వహించారు. మున్సిపాలిటీ సమీపంలోని



మీసేవ తనిఖీ చేయగా ఓనర్ అందుబాటులో లేడు అని, ఆపరేటర్ వేలిముద్ర తోటే మీసేవ నడుపుతున్నట్లు వారి దృష్టికి వెళ్ళింది. అంతేకాకుండ లేబర్ కార్డులు అప్లై చేయడం, వాటికి సంబంధించిన వి ఎక్కువగా అదే మీ సేవలో జరగడం తో వాటిపై ఆరాధిశారు. మీ సేవలో టోల్ ఫ్రీ నెంబర్లు డిస్ప్లే లోఉంచాలనిని సూచించారు. గతంలో కూడా అనేక ఆరోపణలు రావడంతో రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించారని పలువురు తెలుపుతున్నారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయ సమీపంలో మరో మీసేవ ను కూడా తనిఖీ చేశారు.

## చేపల వేటలో శిక్షణ

### దరఖాస్తులకు ఆహ్వానం

విజయవాడ,జూలై15(సాక్ష్యం): బాదంపూడిలో గల దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో చేపల వేటలో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పొందే అభ్యర్థులు తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ విద్యార్హతలు అనుభవము మొదలగు వివరాలు తెలుపుతూ ధరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలి. దీనిని మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా వారికి చేరే విధంగా



పంపవలసిందిగా జిల్లా మత్స్య శాఖ అధికారి బి. నరసయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?శిక్షణ పొందుటకు ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని, మత్స్యకారులు, యువకులు, జాలరులు, సహకార సంఘముల సభ్యులు చేపల పెంపకం నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్ కులములు మరియు షెడ్యూల్ తెగలకు చెందిన వారు అర్హులు. ఉపకార వేతనము లేకుండా 20 సీట్లు కలవు, ఇంటర్వ్యూలు 29 న ఉదయం 11.00 గంటలకు మత్స్య శాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో నిర్వహించబడును. ఇంటర్వ్యూలో ఎంపికైన వారి పేర్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటల తర్వాత కార్యాలయము నోటీసు బోర్డులో ఉంచుతారు. మూడు మాసముల శిక్షణా కాలము ఆగస్ట్ 1నుండి అక్టోబర్ 31 వరకు ఉంటుంది. శిక్షణా కాలములో మత్స్య క్షేత్రములు మరియు రిజర్వాయర్లల్లో చేపలు పెంపకము గురించి బోధన మరియు ప్రాక్టికల్ తో కూడిన కోర్సు భోదించబడును. శిక్షణాంతరము పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు- అందించబడును. 5 వ తరగతి ఆ పైన చదువుకున్న వారికి ప్రాదాన్యత, తెలుగులో చదడం, రాయడం తెలిసిన వారికి కూడా అవకాశము ఇవ్వబడుతుంది. 18-30 సంవత్సరములు మధ్య వయస్సు గల వారు అర్హులు, వారి అర్హతలు ఎంపిక కమిటీ- ప్రత్యేక పరిగణనలో వయస్సు పరిమితిని సడలించవచ్చును. సహాయ పరిశీలకులు మత్స్యశాఖ హోదాకు తగ్గకుండా మత్స్యశాఖ అధికార్ల నుండి పొందిన అనుభవం గల సర్టిఫికెట్లు- దరఖాస్తుతో జతపరిచి పంపవలయును. అభ్యర్థి బయోడేటాలు స్వదస్తూరి లేదా -టైప్ చేసిన దరఖాస్తులు గానీ 25వ తేదీ లోగా కార్యాలయానికి పంపాలి..

# ప్రపంచ దేశాలలో పెరుగుతున్న భారత ప్రతిష్ట

### ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో మనదే నాలుగవ స్థానం

### సొంత గడ్డపై మమకారంతోనే సూర్యాపేట జిల్లాలో తొలి పర్యటన

### కోదాడలో ఆత్మీయ సమ్మేళనం లో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు

కోదాడ జులై 15 (సాక్ష్యం) 2014 నుంచి భారతదేశ ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ విద్య వైద్య రక్షణ ఆర్థిక సాంకేతిక రంగాలలో




రికార్డు స్థాయిలో అభివృద్ధి దశకు చేరి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామ చందర్ రావు స్పష్టం చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన తాను సొంత ప్రాంతం మమకారంతో బాధ్యత చేపట్టిన తొలి పర్యటన ఇదేనని పేర్కొన్నారు.ఇక్కడి జ్ఞాపకాలు తనకెప్పుడూ మధురస్మృతులేనన్నారు.. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పది సంవత్సరాల కాలంలో రహదారుల విస్తరణ శర వేగంగా జరిగిందని రాష్ట్రంలో 13 జాతీయ రహదారులు వందల కోట్లతో నిర్మాణం జరిగిందన్నారు.. ఇక రైల్వే వ్యవస్థరోల్ మోడల్ గా రూపాంతరం చెందిందని 4 వందేమాతరం రైళ్లు నడుస్తున్నాయన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇతర దేశాల ఎదుటచేయి చాచాల్సిన దుస్థితి ఉండేదని అయితే ఇప్పుడు బిజెపి పాలనలో మనమే పేద దేశాలకు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నామన్నారు.56 దేశాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత మన దేశానికి దక్కుతుందన్నారు.. ప్రపంచ దేశాలలో మన దేశ ప్రతిష్ట పతాక స్థాయిలో ఉందని నాలుగుముస్లిం దేశాలలో మన ప్రధాని మోడీ అత్యున్నత పురస్కారం పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.. కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ను సరఫరా చేయడమే కాక ప్రపంచంలోని 150 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ ని పంపిణీ చేసిన చరిత్ర మనకుందన్నారు.. స్వదేశీ పరిజ్ఞానంతో విమానాలు సబ్మెరిన్లు ఆయుధ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవటమే కాక ఇతర దేశాలకు సరఫరా చేసే స్థాయికి మన దేశం ఎరిగిందంటే అందుకు బిజెపి ప్రభుత్వమే కారణమన్నారు.ప్రపంచంలో నాలుగవ ఆర్థిక పరిపుష్టి గల దేశంగా ఎదిగింది అన్నారు. బిజెపి నేతృత్వంలో.2047 కల్లా భారతదేశ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థి దశ నుంచి ఇప్పటివరకు తమ పార్టీ ఏ బాధ్యత అప్పగించినప్పటికీ నిబద్ధతగా పనిచేశానని.. నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లటమే నాయకత్వ లక్షణం అన్నారు.దూకుడుగా వ్యవహరించటం అంటే బూతులు మాట్లాడడం వివాదాలు సృష్టించటం. దాడులు చేయటం కాదని రాజకీయ నేతలు ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని.. పార్టీ తమకుఅదే నేర్పిందన్నారు.. ప్రతిపక్షాల నేతలు ప్రత్యర్థులే కానీ



శత్రువుల కారని వ్యక్తిగత దూషణ సరికాదన్నారు.రాష్ట్రంలో తమ పార్టీ ఇప్పటికే రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే స్థాయికి ఎదిగిందని స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటుతామన్నారు.. ఎన్నికలలో ధన ప్రవాహం నిలువరించబడితేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని.. ఈ అంశంపై ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు.. సమాజంలో జరుగుతున్న అంశాలలో సామాజిక మాధ్యమాల దుష్ప్రభావంతో ఏది వాస్తవమో తెలుసుకునే పరిస్థితి లేదని. సామాజిక మాధ్యమాలు స్వీయ నియంత్రణ పాటించి వాస్తవాలను ప్రజలకు స్పష్టీకరించాలని హితవు పలికారు.. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రరావు పాండురంగారావు తో పాటు పలు అసోసియేషన్ల బాధ్యులు రామచంద్రరావును పూలమాలలో శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సమ్మేళనంలో డాక్టర్ జాస్తి సుబ్బారావు బిజెపి నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు చల్లా శ్రీలత రెడ్డి బండారు కవితా రెడ్డి, అక్కిరాజు యశ్వంత్ వెంకటరామయ్య జుట్టు కుంద సత్యనారాయణ. నూనె సులోచన కనగాల నారాయణ నాగాచారి డాక్టర్ రంగాచారి డాక్టర్ రాఘవరావు బొలిశెట్టి కృష్ణయ్య. కిట్టు. న్యాయవాది ఎస్ ఆర్ కె మూర్తి మేకల వెంకట్రావు నీల సత్యనారాయణ. పందిరి నాగిరెడ్డి ఏం సైదేశ్వర రావు.చెన్నకేశవరావు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

### ఫార్మసీ,లా కాలేజీల ఏర్పాటు చిరకాల కోరిక

### మహాత్మాగాంధీ వర్సిటీ ప్రతిష్టను పెంచాలి

### నల్లగొండ విద్యారంగ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,జూలై15 : నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండలో మ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ-,కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ నల్గొండలో యూనివర్సిటీ- కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు



ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది తన చిరకాల కోరిక అన్నారు.ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధి పై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష నిర్వహించారు. నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ,రిజిస్ట్రార్ ,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్ననుందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తు న్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.డిగ్రీ,జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు..హై స్కూల్స్ బలోపేతంపై చర్చించి,అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా,సాంకేతిక,ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన,మహాత్మగాంధీ యూనివర్సిటీ- వీసీ అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు అడుగేయాలి

### నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలి

కడప,జూలై15(సాక్ష్యం): స్థానిక వనరులతో పరిశ్రమలు స్థాపిస్థే తప్ప దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు విషయంలో మరోమారు ఆలోచన చేయాల్సిఉంది. అలాగే స్థానికంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలించకుండా అడ్డుకోవాలి. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం చేయాల్సిన అవసరం ఉంది. ఇంకా



కాలయాపన చేయడం వల్ల ఎందరో యువత ఆశలను దెబ్బతీశారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థగతంలోనే నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. సామాన్య ప్రజలనేగాక న్యాయ వ్యవస్థనూ మోడీ సర్కారు పక్కదారి పట్టించందనే అనుకోవాలి. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసిస్తున్నారు. కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్ళ మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. సంకుచిత స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదని స్థానిక లెఫ్ట్ నేతలు వాదిస్తున్నారు.

# డెంటిస్ట్ ప్రత్యూష భర్తతో పాటు కుటుంబ సభ్యుల అరెస్ట్

హన్మకొండ,జూలై15( : డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్య కేసులో ఆమె భర్త సృజన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులైన ప్రత్యూష భర్త సృజన్, ఆయన తల్లిదండ్రులు, సృజన్‌తో వివాహేతర సంబంధం పెట్టుకున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు వివరాలను ఏసీపీ పి.ప్రశాంత్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌తో వివాహేతర సంబంధాన్ని వదిలిపెట్టబోనని భర్త తేల్చిచెప్పడంతోనే డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్యకు పాల్పడినట్లు- కాజీపేట పోలీసులు తెలిపారు. ప్రత్యూష-సృజన్ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. వీరి కుటుంబం హసన్‌పర్తిలోని కాకతీయ వింటేజ్ విల్లాస్‌లో స్థిరపడింది. కొన్నాళ్ల క్రితం ఓ ప్రైవేటు- ఆస్పత్రి పబ్లిసిటీ- కోసం యాజమాన్యం సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌ను పిలిపించారు. ఆమెతో



సృజన్‌కు ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. అప్పటి నుంచి కుటుంబాన్ని పట్టించుకోని సృజన్.. భార్యను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. ఇన్‌ఫ్లూయెన్సర్‌ను వదిలిపెట్టలేనని తేల్చి చెప్పాడు. భర్తతోపాటు అత్తమామలు, ఇన్‌ఫ్లూయెన్సర్ వేధింపులకు గురిచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 13న సృజన్, ప్రత్యూష మధ్య గొడవ జరిగింది. వివాహేతర సంబంధాన్ని వదిలేయాలని ఎంత చెప్పినా భర్త తన మాట వినకపోవడంతో మనస్తాపానికి గురైన ప్రత్యూష.. అదే రోజు సాయంత్రం గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భార్య ఎంతసేపటికీ గది నుంచి బయటకు రాకపోవడంతో సృజన్ కిటికీ నుంచి చూడగా.. ప్రత్యూష ఉరివేసుకోవడం కనిపించింది. వెంటనే తన స్నేహితులకు సమాచారం అందించిన సృజన్.. వారి సాయంతో ప్రత్యూషను ఓ ప్రైవేటు- ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ ఘటనపై హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యూష తల్లి సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రత్యూష మరణించడంతో భర్త సృజన్, అత్తమామలు, ఇన్‌ఫ్లూయెన్సర్ పోలీసుల కంట కనిపించకుండా తప్పించుకొని తిరిగారు. కాకతీయ వింటేజ్ విల్లాస్ వద్ద పోలీసులు గస్తీ కాస్తున్న విషయం తెలియక మంగళవారం ఉదయం ఆ నలుగురు కారులో అక్కడికి చేరుకున్నారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని న్యాయమూర్తి వద్ద ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఆమె ఒంటిపై గాయాలు ఉన్నాయని, వారే హత్య చేశారని ప్రత్యూష తల్లిదండ్రులు ఆరోపించారు.

## వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు

### వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకు హైకోర్టు మందలింపు

అమరావతి,జూలై15(సాక్ష్యం): తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్ర దుమారమే రేగింది.. అయితే, ఈ వ్యవహారంలో వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై ఏపీ హైకోర్టు సీరియస్ అయ్యింది.. ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలను హైకోర్టు తప్పుబట్టింది.. మహిళా ఎమ్మెల్యేపై ఆ వ్యాఖ్యలు ఏంటి? అంటూ మండిపడింది.. మహిళా ఎమ్మెల్యేకు ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నించింది.. అలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించలేం అని స్పష్టం చేసింది.. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని మందలించింది . అనుచిత వ్యాఖ్యలు చేయకుండా నియంత్రణలో ఉండాలని హైకోర్టు హెచ్చరించింది.. మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని వార్నింగ్ ఇచ్చింది హైకోర్టు.. మీ వ్యాఖ్యలతో న్యూసెన్స్ చేశారని తీవ్రంగా వ్యాఖ్యానించింది.. ఇక, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ రేపటికి వాయిదా వేసింది ఏపీ హైకోర్టు..

## వైకాపా ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్‌పై పోలీసు కేసు

విజయవాడ,జూలై15(సాక్ష్యం): వైకాపా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా గెలిచిన వెంటనే ప్రతి ఒక్కరి లెక్కలు తేలుస్తామని.. కూటమి నాయకులు, అధికారులను తమ కార్యకర్తల ఇంటి వద్దకే తీసుకెళ్లి రప్పా.. రప్పా చేస్తానని అరుణ్‌కుమార్ తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కంచికచర్ల తెదేపా నేత సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్సీపై కేసు నమోదైంది.

## పర్యాటకంగా పోలవరం, కొల్లేరు అభివృద్ధి: నాదెండ్ల

ఏలూరు,జూలై15(సాక్ష్యం): ఏలూరు జిల్లాలో అద్భుతమైన వనరులు ఉన్నాయని, మౌలిక వసతులు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరు కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంజాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల నుంచి నిధులు తీసుకొచ్చి రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. పోలవరం, కొల్లేరును పర్యటకంగా అభివృద్ధి చేసేందుకు అవకాశముందన్నారు. జిల్లాల్లో పర్యటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## వైకాపా ఎంపి మిథున్ రెడ్డికి షాక్

### ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

అమరావతి,జూలై15(సాక్ష్యం): మద్యం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో మిథున్‌రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్నారు. రాష్ట్రంలో మద్యం ఆర్డర్లు, సరఫరా వ్యవస్థ గతంలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని, వైకాపా ప్రభుత్వ హయాంలో దానిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంలో ఆ పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని సీఐడీ తెలిపింది.

తనను పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు ముందస్తు బెయిల్ కోసం మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆ పిటిషన్ పై కీలక నిర్ణయం తీసుకున్న ధర్మాసనం.. మిథున్ రెడ్డి బెయిల్ పిటీషన్ ను డిస్మిస్ చేసింది. మద్యం కుంభకోణం విచారణ కీలక దశలో ఉన్నందున ఇప్పుడు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. దీంతో త్వరలో ఈ కేసులో మిథున్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## భిన్నత్వంలో ఏకత్వమే మన విధానం

### జాతీయ సమగ్రత, భాషా సామరస్యం ముఖ్యం
### పవన్ హిందీ భాషా వ్యాఖ్యలపై జనసేన వివరణ

అమరావతి,జూలై15(సాక్ష్యం): భిన్నత్వంలో ఏకత్వం, జాతీయ సమగ్రత, భాషా సామరస్యంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన విధానమని జనసేన స్పష్టం చేసింది..హైదరాబాద్‌లో నిర్వహించిన రాజ్యభాష విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.. అయితే, దీనిపై జనసేన పార్టీ స్పందించింది.. మాతృభాషకు ప్రథమ ప్రాధాన్యత.. సమాజంలో మన గుర్తింపుకు మూలం మాతృభాషే అని స్పష్టం చేసింది జనసేన. బాల్యంలో విద్యాభ్యాసానికి, మన సంస్కృతులను కాపాడుకోవడానికి మాతృభాష తప్పనిసరిగా ఉండాలన్నది పవన్ అభిప్రాయమని తెలిపింది. బహుభాషా ప్రావీణ్యం జీవితంలో ఎదిగేందుకు ఒక సాధనం అని పేర్కొన్నారు.. అది జ్ఞానాన్ని అందించడమే కాకుండా, భిన్న సంస్కృతుల ప్రజలతో మమేకం అయ్యేందుకు, అవకాశాలను మెరుగుపరచేందుకు తోడ్పడుతుందని పేర్కొంది. అన్ని భాషలను గౌరవించాలి.. ఏ భాషను బలవంతంగా రుద్దవద్దని పవన్ కల్యాణ్ అన్నారని జనసేన స్పష్టం చేసింది. ప్రతీ భాషకు సముచిత గౌరవం ఇవ్వటం కనీస బాధ్యత. భాషను గౌరవిస్తూ, అది ప్రజలను కలిపే వారధిగా పనిచేస్తుందని పార్టీ స్పష్టం చేసింది. భాషను బలవంతంగా రుద్దితే అది ప్రజలను విడదీస్తుందన్న అభిప్రాయాన్ని వెల్లడించింది. హిందీని బలవంతంగా రుద్దడం లేదు.. కానీ, హిందీ వల్ల ప్రయోజనాలు అనేకం అని తెలిపింది. హిందీ భాషను ఖచ్చితంగా నేర్చుకోవాలనే విధానానికి పవన్ కల్యాణ్ ఎప్పుడూ వ్యతిరేకమే. అయితే, ఉద్యోగ అవకాశాల కోసం, విభిన్న ప్రాంతాల ప్రజలతో మమేకం అయ్యేందుకు హిందీని నేర్చుకోవడం వల్ల ఫలితాలే తప్ప నష్టం ఏమీ లేదని పార్టీ పేర్కొంది. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ అస్తిత్వం. భాషా వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం ద్వారా భారతదేశం మరింత సమగ్రాభివృద్ధిని సాధించగలదని, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడగలదని పవన్ కల్యాణ్ అభిప్రాయం అని జనసేన తెలిపింది..

## పరామర్శల పేరుతో దండయాత్ర

### జగన్ తీరు దారుణం: మంత్రి సత్యకుమార్

విశాఖపట్టణం,జూలై15(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, ఆ పార్టీ చీఫ్ వైఎస్ జగన్‌పై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విశాఖ పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ



అబద్ధాలను ప్రచారం చేయడంలో ఆరి తేరిందన్నారు.. వాళ్ల భాష, పరామర్శలు రాష్ట్ర ప్రజలు అంతా చూస్తున్నారన్న ఆయన.. వేలాది మందితో వెళ్లి చేసేది పరామర్శా? లేక దండ యాత్రో.. వాళ్లే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. వైఎస్ జగన్.. వెళ్లిన ప్రతీసారీ దురదృష్టకర ఘటనలు జరుగుతున్నాయి... కొట్లాటలు, రాళ్ల దాడులు చేయడం, వికృతమైన భాష వాడటం.. లేదంటే కార్యకర్తలను కార్లతో తొక్కించి చంపేయడం కనిపిస్తోందని ఫైర్ అయ్యారు..ఇక, చంపేసిన తర్వాత పశ్చాతాపం కూడా లేకుండా..? మా కార్యకర్తె కదా.. మీకేమీ నొప్పి అని అడుగుతున్నారు అంటూ వైసీపీపై మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు.. పరిహారం ఇచ్చాం కనుక మీకేమీ సంబంధం అనేది బాధ్యతా రాహిత్యం అవుతుందన్నారు.. ఇది ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మానసిక ధోరణికి నిదర్శనం అన్నారు.. మరోవైపు, ఏజెన్సీ ప్రాంతంలో ఫీడర్ అంబులెన్సులు పునరుద్ధరణ చేస్తున్నాం... 860 బైక్ ల ద్వారా వైద్య సేవలు అందించేందుకు టెండర్లు పిలుస్తున్నామని వెల్లడించారు.

# దేశానికి గేమ్ ఛేంజర్‌గా పివి ఆర్థిక సంస్కరణలు

**దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలు భారత్ గతిని మార్చాయి**

**బహుహభాషా వేత్తయే కాకుండా గొప్పరాజనీతిజ్ఞుడు**

**పివి కృషితోనే దేశంలో ఐటి విప్లవం సాధ్యమయ్యింది**

**పివి ఆర్థిక విధానాలపై చంద్రబాబు ప్రశంసలు**

న్యూఢిల్లీ,జూలై15(సాక్ష్యం): మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పివి తీసుకుని వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజర్‌గా ఆర్థికరంగానికి ఊతంగా నిలిచాయని అన్నారు. దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది పివియేనని అన్నారు. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ దూరదృష్టితో ఆర్థిక విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే



ఐటీ విప్లవం వచ్చిందని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. ఢిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు. మైనారిటీ- ప్రభుత్వంలోనూ పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయి కొనసాగించారు. వాజ్‌పేయి హయాంలో హైవేలు, విమానాశ్రయాలు, పోర్టులు వచ్చాయి. 2014లో మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది. అనేక దేశాలతో ఆయన మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం అని చంద్రబాబు అన్నారు. నేను చాలా అదృష్టవంతుడిని.. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో కలిసి పనిచేసే అవకాశం లభించిందని చంద్రబాబు నాయుడు గుర్తుచేసుకున్నారు.. పీవీ భారత ముద్ద బిడ్డ, భారత రత్న.. అసలుసిసలు తెలుగు బిడ్డ అని కీర్తించారు.. ఆయనతో నాకు మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవని గుర్తుచేసుకున్నారు.. 17 భాషల్లో పీవీ నిష్ణాతుడు.. కానీ, ప్రస్తుతం హిందీ భాష నేర్చుకోవడం పై పెద్ద రాద్ధాంతం చేస్తున్నాం అని విమర్శించారు. ఎంతో సంయమనం, ఆలోచనపరమైన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు పీవీ అంటూ కొనియాడారు. గతంలో భారత ఆర్థికాభివృద్ధి రేటు- 3 నుంచి 5 శాతం ఉండేది.. గతంలో భారత దేశానికి చెందిన బంగారాన్ని తాకట్టు- పెట్టే పరిస్థితుల్లో ఉన్నాం.. పిల్లి రంగు నలుపా, తెలుపా అనే వ్యత్యాసంతో చూడరాదు.. ఎలుకను పట్టుకునే పిల్లి అయితే చాలు అన్నారు చంద్రబాబు.. సంక్షోభాన్ని ఒక అవకాశంగా తీసుకోవాలి. సరిగ్గా అదే చేశారు పీవీ నరసింహారావు అని తెలిపారు..

1991లో దివంగత పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలను ఇప్పుడు దేశ ప్రజలంతా అనుభవిస్తున్నారు.. అన్ని పార్టీల మధ్య రాజకీయ ఏకాభిప్రాయం సాధించడంలో అసాధారణ ప్రతిభాశాలి పీవీ అంటూ ప్రశంసలు కురిపించారు చంద్రబాబు. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా భారత్ ఉంది..

2028 కల్లా భారత్ మూడవ ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామన్న విశ్వాసం నాకు ఉందన్నారు చంద్రబాబు.. 2047 కల్లా భారత్ ప్రపంచంలోనే నెంబర్ 1 ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు.. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు అమలు చేయడం ప్రారంభించారు.. అప్పట్లో 3 నుంచి 4 వరకు భారత్ ఆర్థికాభివృద్ధి రేటు ఉండేది.. ప్రస్తుతం భారత్ ఆర్థికాభివృద్ధి రేటు- 6 నుంచి 7 వరకు ఉంది. 2047 కల్లా భారత్ వృద్ధి రేటు- 10కి మించి ఉంటుందనే నమ్మకాన్ని చంద్రబాబు నాయుడు వ్యక్తం చేశారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా చంద్రబాబు

**హోంమంత్రి అమిత్ షాతో భేటీ**

**రాష్ట్ర సమస్యలపై ఇరునేతల చర్చ**

**అశోక్‌గజపతికి గవర్నర్ ఇవ్వడంపై కృతజ్ఞతలు**

న్యూఢిల్లీ,జూలై15(సాక్ష్యం): ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు మంగళవారం సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై ఇరువురు మధ్య చర్చ జరిగినట్లు- సమాచారం. పోలవరం, బనకచర్లపై ఏపీ వైఖరిని కేంద్ర హోం మంత్రికి చంద్రబాబు వివరించారు. ముందుగా మాజీ కేంద్ర మంత్రి టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజును గవర్నర్ గా నియమించడంపై హోం మంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై అమిత్ షాతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు.



కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చంద్రబాబు సుమారు 40 నిమిషాలపాటు కొనసాగిన ఈ సమావేశంలో పలు అంశాలను కేంద్రమంత్రికి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో గాడిలో పెడుతున్నామని అమిత్‌షాకు చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును రూ.82వేల కోట్లతో ప్రతిపాదించినట్లు- తెలిపారు. గోదావరి మిగులు జలాలను వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందన్నారు. ఏపీ ఎదుర్కొంటు-న్న నష్టంపై ఆర్థిక సంఘానికి నివేదించినట్లు అమిత్‌షాకు సీఎం తెలిపారు. ఏపీలో వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించాల్సిన అవసరాన్ని సీఎం.. హోం మంత్రికి వివరించారు. రాష్ట్ర విభజన వల్ల ఏపీ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని నిధుల కేటాయింపులు చేసేలా చూడాలని 16వ ఆర్థిక సంఘానికి నివేదించామని అమిత్ షాకు సీఎం వివరించారు. అలాగే రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు నీటిని తరలించేందుకు కీలకమైన పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టు అంశాన్ని కూడా ప్రస్తావించారు. పోలవరం నుంచి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్ వరకూ 200 టీ-ఎంసీల వరద నీటిని తరలించేలా ఈ లింక్ ప్రాజెక్టు ప్రతిపాదించినట్లు- సీఎం.. చెప్పారు.

అనుసంధాన ప్రాజెక్టు పూర్తి అయితే కరవు పీడిత రాయలసీమ ప్రాంతానికి దక్కే ఫలితాలను సైతం అమిత్ షాకు వివరించారు సీఎం చంద్రబాబు. గోదావరి నదిలో ఎగువ, దిగువ రాష్ట్రాల నీటి అవసరాలు తీర్చిన తర్వాత కూడా 90 నుంచి 120 రోజుల మిగులు జలాలు ఉంటాయని ముఖ్యమంత్రి చెప్పారు. నదీ ప్రవాహ మార్గంలో చివరి రాష్ట్రంగా గోదావరి మిగులు జలాలను పూర్తిగా వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందని అమిత్ షా కు చెప్పారు.

## ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసే లక్ష్యం

### వ్యాపార నైపుణ్యాలు వెలికితీసి ప్రోత్సహిస్తాం
### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్

అమరావతి,జూలై15(సాక్ష్యం): మహిళలను ఆర్థికంగా శక్తివంతులను చేసి వారు గొప్ప వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి లైవ్లీ హుడ్స్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిఫ్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంను తాడేపల్లిలోని ఓ ప్రైవేటు కన్వేన్షన్ లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వారిలో దాగున్న వ్యాపార నైపుణ్యాలను వెలికితీసి వారిని బలమైన వ్యాపారవేత్తలుగా తయారు చేయడానికి మెప్మా చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మందికి పైగా మహిళా వ్యాపారవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల నుంచి రుణం తీసుకుని చిన్న చిన్న వ్యాపార సంస్థలు నెలకొల్పి అంచెలంచెలుగా రూ. కోటి టర్నోవర్ సాధించే సంస్థలుగా రూపాంతరం చెందేలా వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమం ద్వారా ఈ ఏడాదిలో రాష్ట్ర మంతా ఆడిట్ నిర్వహించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని సురేష్ కుమార్ అన్నారు. మహిళలు చాలా మంది ఆడిట్ లో పాల్గొంటే తమ కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందవన్న అపోహ లో ఉన్నారని, అది వాస్తవం కాదని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో పేదరికాన్ని శాశ్వతంగా దూరం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. నేడు మన సోసైటీలో ఎన్నో విధాలుగా ఆదాయం పొందే మార్గాలు ఉన్నాయని, అవకాశాలను అందిపుచ్చుకోవాలన్న సంకల్పం ఉండాలన్నారు. ఉదాహరణకు కుకింగ్, వివిద అంశాలపై అవగాహన కల్పించే వీడియోలు సైతం ఆదాయాన్ని సమకూర్చుతాయన్నారు. మన గ్రామంలో, మన పట్టణంలోనే సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పై శిక్షణ పొంది ఆదాయం




ఆర్జించవచ్చన్నారు. మెప్మా ఎండీ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి, వారిని సంఘంలో ఒక గుర్తింపు కలిగిన వ్యాపారవేత్తలుగా తయారు చేయడానికి మెప్మా సిబ్బంది శక్తి వంచన లేకుండ పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు రుణాలు ఇప్పించడంతో బాధ్యత తీరిపోయిందనుకోకూడదని, వారి వ్యాపార ఉన్నతికి తమ వంతు సలహాలు, సహాయ సహకారాలు అందించాలన్నారు. రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి కార్పొరేషన్ లలో రఊఆ ఆడిట్ చివరి దశకు వచ్చిందని, మిగిలిన 14 కార్పొరేషన్ లలో కూడా ఆడిట్ ను త్వరలోనే నిర్వహిస్తామని, అటు-పై మున్సిపాల్టీలు, నగర పంచాయితీలలో దశల వారీగా నిర్వహిస్తామన్నారు. ఆడిట్ అంటే వ్యాపారంలో ఉన్న మహిళలకు మరింత మెళుకువలు అందించడం, వారిని ప్రోత్సహించడం వంటివి ఉంటాయని వివరించారు. మెప్మా సిబ్బంది సాధించిన విజయాలను మెమోంటల రూపంలో సంతృప్తి పడరాదని, మహిళా వ్యాపారవేత్తలు సమర్ధవంతంగా తమ వ్యాపారాలను నిర్వహించేలా వారికి వెన్నుదన్నుగా నిలచినప్పుడే సంతృప్తి చెందాలని కోరారు. స్వయం సహాయక సంఘాల నుంచి రుణం తీసుకుని వ్యాపారాన్ని ప్రారంభించి అభివృద్ధిలోకి వచ్చిన పలువురు మహిళా వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విజయవాడకు చెందిన దీప్తి రెడ్డి వ్యాపార విస్తరణలో తన అభివృద్ధిని వివరిస్తూ డ్వాక్రా రుణం రూ. 2లక్షలతో బొటిక్ ను ప్రారంభించానని ఇప్పుడు 12 మందికి తానే ఉపాధి చూపించగలుగుతున్నానని, దాదాపు నెలకు రూ. 5లక్షలు సిబ్బందికి జీతాలు ఇచ్చే స్థాయికి చేరుకున్నానని గర్వంగా తెలిపారు. అలాగే విజయవాడకు చెందిన మరో వ్యాపారవేత్త రమాదేవి మాట్లాడుతూ సెమీ కుకింగ్ చపాతి పరిశ్రమ స్థాపించి నెలకు స్థిర ఆదాయం పొందుతున్నానని సంతోషం వెలిబుచ్చారు. విజయవాడకు చెందిన మరో మహిళా వ్యాపారవేత్త హైమా మాట్లాడుతూ చీరల మాన్యూఫాక్చరింగ్ యూనిట్ ను డ్వాక్రా రుణం రూ. 60వేలతో ప్రారంభించానని ఇప్పుడు రూ. 3కోట్ల టర్నోవర్ కు చేరుకున్నానని వివరించారు. కార్యక్రమంలో ఇండియా ఎస్ఎంఈ ఫోరమ్ ప్రెసిడెంట్ శ్రీ వినోద్ కుమార్, భారత ఎస్ఎమ్ఈ ఫోరం డైరెక్టర్ జనరల్ శ్రీమతి సుష్మ మోర్తానియా, మెప్మా అడిషనల్ మిషన్ డైరెక్టర్ శ్రీ నాగ వేంకటేశ్వరరావు కోటిపల్లి గారు అన్ని జిల్లాల ప్రాజెక్ట్ డైరెక్టర్లు,. భారత ఎస్ఎమ్ఈ ఫోరం డైరెక్టర్ - శిక్షణ, నైపుణ్యం మరియు ఇంక్యూబేషన్ శ్రీమతి భవ్య శర్మ మెప్మా సిటీ- మిషన్ మేనేజర్లు, సీఓలు, ఊ÷-రఐలు మరియు ఎస్ఎంఎంలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నదుల అనుసంధానానికి ఆద్యులు కెఎల్ రావు

### ఆయన మార్గాన్ని అనుసరిస్తున్న చంద్రబాబు
### కెఎల్ రావు జయంతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల

విజయవాడ,జూలై15(సాక్ష్యం): ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారని.. అయితే 50 ఏళ్ల క్రితమే నదుల అనుసందానికి నాంది పలికింది కేఎల్ రావు అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తు చేసుకున్నారు.కేఎల్ రావు స్ఫూర్తిని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని తెలిపారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, హిరాకుడ్ సహా దేశంలో అత్యంత భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి కేఎల్ రావు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ప్రఖ్యాత ఇంజినీర్ కేఎల్ రావు తెలుగువారు కావడం గర్వకారణమని కొనియాడారు. ప్రఖ్యాత ఇంజినీర్ డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి సందర్భంగా కేఎల్ రావు చిత్రపటానికి మంత్రి నిమ్మల నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కరవుతో వచ్చే దుర్భిక్ష పరిస్థితులు పారద్రోలాలంటే నదుల అనుసందానమే మార్గమని స్పష్టం చేశారు. ఏటా 3 వేల టీఎంసీల వరద నీరు సముద్రంలోకి పోకుండా పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు నిర్మిస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు విధ్వంసానికి గురైందని మండిపడ్డారు. ప్రశ్నార్థకమైన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం గాడిలో




పెట్టిందని అన్నారు. 2027 డిసెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్ తిచేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. పట్టిసీమ కాదు.. వట్టిసీమ అని గతంలో శాసనసభలో జగన్ అవహేళన చేశారని.. చంద్రబాబు కృషి పట్టు-దలతో పట్టిసీమ పూర్తి చేయడంతో కృష్ణాడెల్టా సస్యశ్యామలం అవుతోందని వెల్లడించారు. ఈ ఏడాది కృష్ణా డెల్టాలో వర్షాలు ఆశించినంతగా కురవలేదన్నారు. ఎగువ ప్రాజెక్టులు నిండకపోయినా పట్టిసీమ నీరుతో కృష్ణా డెల్టా కళకళలాడుతోందని చెప్పుకొచ్చారు. విజయవాడలో నీలం రంగులో ప్రవహించే కృష్ణమ్మ .. గోదారమ్మ కలవడంతో ఎరుపురంగు పులుముకుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ సాగునీటి ప్రాజెక్టులపై తీవ్ర నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస నిర్వహణ లేకపోవడంతోనే గతంలో పులిచింతల గేట్లు- కొట్టు-కుపోయాయని వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను నిర్వహణ, మరమ్మతులకు నిధులిచ్చామన్నారు. ప్రజలిచ్చిన అధికారంతో ఒళ్లు దగ్గర పెట్టు-కుని పనిచేస్తున్నామన్నారు. ఈ ఏడాదిలో ఉత్తరాంధ్రకు పోలవరం ద్వారా నీరు తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. హంద్రీనీవా ప్రవాహం 2100 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కుల ప్రవాహం పెంచేలా ఏడాదిలోనే కాలువలు వెడల్పు చేశామన్నారు. స్ఫూర్తి నిచ్చేలా పనిచేయడమే కెఎల్ రావుకు ఇచ్చే ఘనమైన నివాళి అని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కృత్యదార బోధన



**నెల్లికుదురు జులై 15 (సాక్ష్యం న్యూస్ ) :** స్థానిక నెల్లికుదురు ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు భారతదేశ భౌగోళిక స్వరూపాలు పాఠ్యాంశాన్ని వివిధ భౌగోళిక అంశాలను పాఠశాల ఆవరణలో ప్రాజెక్టు రూపకల్పన చేయడం జరిగింది. సి సి ఈ విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులు దేశంలో గల నైసర్గిక స్వరూపాలైన హిమాలయాలు, ఎడారులు, పీఠభూములు, గంగా సింధు మైదానాలు, ద్వీపకల్పములను నదులు పరివాహక ప్రాంతాలను మట్టి, గులకరాళ్ళ ఇసుకతో తయారుచేసి పాఠశాలలో ఉన్న విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఈ ప్రాజెక్టును వివరించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు టి .సతీష్, ఎండి నూరుద్దీన్, బి. దేవేందర్ , ప్రిన్సిపల్ జి. ఉపేందర్ రావు విద్యార్థులను అభినందించారు . ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖేడ్‌లో విజిలెన్స్ దాడులు: అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**నారాయణఖేడ్ జులై 15( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ పట్టణంలోని ఏఎస్‌నగర్ ప్రాంతంలో విజిలెన్స్ అధికారులు అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యంపై దాడులు నిర్వహించారు. ఓ గోదాములో నిల్వ ఉంచిన సుమారు 60 బస్తాలు (40 క్వింటాళు ) రేషన్ బియ్యంను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇదే సమయంలో రేషన్ బియ్యం రవాణాలో ఉపయోగించిన 5 ఎక్సెల్ వాహనాలు, ఒక బైక్ ను కూడా విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఈ దాడుల గురించి అధికారులు ఇంకా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది. ఈ ఘటనతో రేషన్ దుర్వినియోగంపై చర్చ మొదలైంది. అధికారుల నుంచి దర్యాప్తు కొనసాగుతోంది.

## తారా కళాశాలలో మేఘా జాబ్ మేళా

**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో టీఎస్ కేసి, ప్లేస్మెంట్ సెల్ మరియు ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో వివిధ కంపెనీల సమన్వయంతో మెగా జాబ్ మేళాను ఈనెల 17వ తేదీన నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఉద్దేశంతో మరియు ఈ కళాశాలలో డిగ్రీ మరియు పీజీ చేసిన విద్యార్థుల సౌకర్యార్థమై 20 కి పైగా కంపెనీల సహకారముతో ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నామని, అర్హులైన అభ్యర్థులు తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు మూడు జిరాక్స్ సెట్ ,3 ఫోటోలతో 17 జూలై 2025 నాడు 10 గంటలకు కళాశాలలో జరిగే జాబ్ మేళాకు హాజరు కావాలని తెలిపినారు. ఈ జాబ్ మేళాలో మ్యాజిక్ బస్సు, ఎం.ఎస్.ఎన్ లాబరేటరీ, ఐ ప్రాసెస్, కైటెక్, కాగ్నిజెంట్, శ్రీరామ్ చిట్స్, హెూమర్ లేబరేటరీస్, హై స్కేర్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి 20 కంపెనీలు మరియు సంస్థలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని, ఇంటర్మీడియట్ నుండి ఉన్నత విద్యార్హతలు కలిగిన అభ్యర్థులందరూ ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చునని తెలిపినారు. ఏవైనా సందేహాలు ఉంటే 94410 69020 నంబర్ను సంప్రదించాలని కోరినారు.

## జీవుల మనుగడకు చెట్లు ఆధారం



**ఖానాపురం జులై15 (సాక్ష్యం న్యూస్ ) :** మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు అని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఖానాపురం తహశీల్దార్ నంగునూరి రమేష్ అన్నారు. ఖానాపురం మండలం రాగంపేటలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాలతి అద్వర్యంలో ఇంటింటా మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం వనమహెూత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ విశ్వంలో జీవులకు అవసరమైన వాయువును ఇచ్చే చెట్లు ప్రధానమని, ఈసదర్భంగా చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చూడాలన్నారు. భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులను అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఇంఛార్జీ ఎంపిడివో సునిల్ కుమార్ ,ఏవో భోగ శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ



**ఖానాపురం జులై15 (సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలంలోని బుధరావుపేట ,నాజీతండా పాఠశాలలను ఎంఈఓ శ్రీదేవి సందర్శించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల హాజరు శాతంను పరిశీలించారు. విద్యార్థుల వివరాలను అన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులలో కనీసం అభ్యాసనా సామర్థ్యం వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులలో వ్యక్తిగత శుభ్రత ,పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో బుధరావుపేట కాంప్లెక్స్ హెచ్ ఎం సయ్యద్ ఆరిఫ్ హుస్సెన్ ,ఉపాధ్యాయులు ,సీఆర్ పీ భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ వాణిజ్య పరిశ్రమల సమాఖ్య మండలి భవనం

### – (రామా హాల్) ప్రారంభోత్సవానికి అతిథిగా మైనంపల్లి రోహిత్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) (15 జులై)** రామా కండక్టర్స్ పరిశ్రమ అధినేత పురుషోత్తం దాస్ రాజేంద్ర అగర్వాల్ చే నిర్మించబడ్డ తెలంగాణ వాణిజ్య మరియు పరిశ్రమల సమాఖ్య మండలి భవనం(రామా హాల్) ప్రారంభోత్సవానికి మెదక్ ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ మరియు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంత రావు గార్లు అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొని నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు సబ్సిడీల విషయంలో మంచి ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క గారి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని వారి దూర దృష్టితో రాష్ట్రంలో ఎన్నో స్టార్టప్ కంపెనీలు వచ్చాయని తెలిపారు. యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఉద్యోగం కన్న వ్యాపారం యువతను ఉన్నత స్థాయిలో ఉంచుతుందని, యువత తమ కాళ్ళ మీద తము నిలబడే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని హితవు పలికారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!


తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!



**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్కల గ్రామంలో మోసిన అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త స్థానిక గ్రామస్తుల ద్వారా కుటుంబానికి వారి సొంత నిధుల నుండి 5000.వేల రూపాయల ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందజేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, మాజీ ఎంపిటిసి నర్సింగరావు , పట్నం శ్రీనివాస్, షేక్ బషీర్, వడ్ల పాపయ్య చారి, గౌస్, జాంగిర్, సలీం, మణి గౌడ్, పట్నం రాహుల్, శివకుమార్, అఫ్రోజ్, దినేష్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సొసైటీగా ఎంపికైన శివంపేట పిఎసిఎస్!

ప్రోత్సాహకంగా 316000/- చెక్కుచైర్మన్‌కు అందజేత!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** హైదరాబాదులో ని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర ఎఫ్ పి ఓ ప్రోగ్రాంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శివంపేట్ ప్రాథమిక సహకార సంఘానికి 316000 లు చెక్కును తెలంగాణ రాష్ట్ర టెస్ట్ క్యాప్ చైర్మన్ రవీందర్ రావు చేతుల మీదుగా శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోపరేటివ్ యూనియన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, హత్నూర పిఎసిఎస్ చైర్మన్ దుర్గా రెడ్డి, సోమక్కపేట్ పిఎసిఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, తూప్రాన్ పిఎసిఎస్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో విద్యుత్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజున విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి అధ్యక్షత వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, గ్రామీణ ప్రాంతాల్లో తరచూ ఏర్పడుతున్న లో–వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సాగునీటి కోసం రైతులకు అవసరమైన సమయాల్లో విద్యుత్ అందుబాటులో ఉండేలా షెడ్యూల్ పాటించాలన్నారు. విడియుత్ లైన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఓవర్ లోడెడ్ ఫీడర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వంతో కలిసి తాను కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అలాగే, ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేలా కింది స్థాయి అధికారుల పనితీరుపైనా సమీక్షించారు. ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదుకూ త్వరితగతిన స్పందించాలని సూచించారు.. ఈ సమావేశంలో డీఈ, ఏడీ, ఏఈ, స్థాయి అధికారులు, విద్యుత్ విభాగ సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది

### – ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి – ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** వన మహెూత్సవం 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం రోజున రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో వనమహెూత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని తెలిపారు, ఇండ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, సహజ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు,ప్రతి ఒక్కరూ విధిగా ఇండ్లలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి వెంట... అధికారులు బ్లాక్ మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తిమ్మాపురంలో గురు పూజోత్సవం..

**దేవరకొండ: నేరడుగోమ్ము: జూలై 15 (సాక్ష్యం** నేరేడుగోమ్ము మండలం తిమ్మాపురం గ్రామంలో మంగళవారం రోజున ఆర్ఎస్ఎస్ ఉత్సవాలలో భాగమైన గురు పూజోత్సవం చేయడం జరిగింది.. దీనిలో ముఖ్య వక్త గ్రామీణ సంఘ్ చాలాక్ తాటి శెట్టి సుదర్శన్ జీ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది .ఆర్ఎస్ఎస్ ప్రారంభం నుండి వేద వ్యాసమహర్షి జన్మదిన సందర్భంగా చేసుకునే గురు పూర్ణిమ మాసంలో ప్రతి సంవత్సరం గురుపూజోత్సవం చేయడం జరుగుతుంది ఇది స్వయంసేవకులు గురువుగా భావించే భగవత్ ద్వజం అయిన కాషాయపు ధ్వజానికి ఉత్సవం చేస్తారు అని చెప్పడం జరిగింది. సంఘం వ్యక్తి నిర్మాణం, సంఘటితం దేశం పట్ల ప్రేమానురాగాలు ఎలా పెంచుతుందో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ నగర ఖండ గ్రామీణ సంఘ్ చాలక్ మల్లేష్ . దేవరకొండ నగర గ్రామీణ కళాశాల విద్యార్థి ప్రముఖ ఐతరాజు కొండల్( శివాజీ) పూర్వ స్వయంసేవకులు బోడ ధనయ్య యాదవ్, కుంభం వెంకన్న ,జిల్లేల అరుణ్ , శ్రీమర్ల ఆంజనేయులు, బుషరాజు వంశీ, బోడ రామ్ చరణ్ తేజ యాదవ్.నూతన స్వయంసేవకులు బోడ రాకేష్ కుమార్ యాదవ్,బుషరాజు రాకేష్, కాకునూరి చందు తదుపరులు పాల్గొన్నారు..



## నర్సరీదారులకు నర్సరీ చట్టం యొక్క నియమ నిబంధనలపై అవగాహన సదస్సు





**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జూలై.15. (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ రైతు వేదిక మిరప, కూరగాయల నర్సరీదారులకు జిల్లా ఉద్యాన %ఽ% పట్టు పరిశ్రమ శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నర్సరీదారులు నియమ నిబంధనల ప్రకారం నర్సరీలను నిర్వహించాలని సూచించారు. ర్సరీలలో పలు మేలైన యాజమాన్య పద్ధతులు, సూచనలు, మరియు నర్సరీ నియమ నిబంధనలు పాటించాలి. రైతుల అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారును పెంచాలి. నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలి. ఆరుబయట (ఓపెన్ ఫీల్డ్స్ లో) నారును పెంచవద్దు. .నర్సరీ లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దు, కొనవద్దు. నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారి పై నకిలీ విత్తనాలు, నారు పోసిన వారి పై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపబడును, జరిమానా కూడా విధించబడును. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన %ఽ% పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారి ఏ. శ్రీనివాస్, , ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. బి. క్రాంతి కుమార్, కే.వి.కె. మల్యాల, డా. కె. నాగరాజు, హెడ్ సైంటిస్ట్, ఉద్యాన పరిశోధన కేంద్రం, మల్యాల, ఎన్. తిరుపతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారులు ఎ. జె. శాంతిప్రియదర్శిని, ఆర్.శాంతి ప్రియ, బి.మానస, కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్. శ్రీనివాస రావు, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి ప్రకాష్, పున్నమి, నర్సరీదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**– 2007-08 సం విద్యార్థుల ఆర్థిక సహాయంతో బ్యాగుల పంపిణీ**




**చిట్యాల జూలై 15(సాక్ష్యం)** చిట్యాల పట్టణంలోని లోయలా స్కూల్ 2007-08 సం సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు వనిపాకల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు చిట్యాల పట్టణం పరిధిలోని ఉర్దూ మీడియం పాఠశాలలో 20 మంది విద్యార్థులు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బ్యాగులు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులను అభినందించడం జరిగింది విద్యార్థులు అంకితభావంతో చదువుకొని తమ తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో దాతలు సయ్యద్ ఇమ్రాన్,ఏనుగు రామకృష్ణారెడ్డి,బోయ సురేష్, బొప్పని లవకుమార్,యాస రాజశేఖర్ రెడ్డి,మిడిదొడ్డి కరుణాకర్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదు

- పార్టీ నిబంధనలు ఉల్లంఘించిన ఏడుగురు వ్యక్తుల బహిష్కరణ
- కాంగ్రెస్ తొర్రూరు బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షుడు హమ్యా నాయక్, సుంచు సంతోష్, సోమ రాజశేఖర్



**సాక్ష్యం న్యూస్ జులై 15 తొర్రూరు ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నిబంధనలు అతిక్రమించిన ఏడుగురు వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించడం జరిగిందని, ఎంతటి వారైనా కాంగ్రెస్ పార్టీ నిబంధనలు అతిక్రమిస్తే బహిష్కరించడంతో పాటు కఠిన చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, కాంగ్రెస్ తొర్రూరు మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ లు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి పై లేనిపోని విమర్శలు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. పాత వాళ్లు కొత్త వాళ్లు అంటూ కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చిన కొత్తవారు విమర్శించడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ సీనియర్లు అందరూ పార్టీలోనే ఉన్నారని పార్టీ నిబంధనలు ఉల్లంఘించిన వారిని పక్కన పెట్టడం జరిగిందని అన్నారు. పార్టీ నుండి బహిష్కరించిన వారిలో మెరుగు మల్లేశం, చిట్టి మల్ల మహేష్, జాటోత్ బాలు నాయక్, ఎద్దు మహేష్ జినుగా రవీందర్ రెడ్డి ధర్మారపు శ్రీనివాస్ ధర్మారపు వంశీకృష్ణ లను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పెద్దవంగర మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, తొర్రూరు మాజీ మండల అధ్యక్షులు చెవిటి సధాకర్, అచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కొంతమందిని సస్పెండ్ చేసిన విషయంపై విలేకరులు ప్రశ్నించగా...**

ఈ విషయంపై విలేకరులు తొర్రూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులను నిబంధనలు ఉల్లంఘచి మాట్లాడిన వారిని వదిలేసి ఇతరులను సస్పెండ్ చేయడం ఏంటని అసలు పార్టీకి సభ్యత్వాలు ఉన్నాయా..? అని అడుగగా సీనియర్లకు మాత్రమే సభ్యత్వాలు ఉన్నాయి ఎవరికి లేవని వారు బదులిచ్చారు. అంటే మాట్లాడిన వారిని వదిలేసి ఈ పిచ్చుకలపై బ్రహ్మాస్త్రం ఏమిటి అని మరోసారి ప్రశ్నించగా వారికి పదవులు ఉన్నందువల్ల వారిని హై కమాండ్ దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ విషయంపై మరోసారి వారిని ప్రశ్నించగా పదవులు ఉన్నవారు పార్టీకి కావాలి కానీ పదవులు లేని వారు పార్టీకి వద్దా అని మరోసారి అడుగగా మండల పార్టీ ఆధీనంలో ఉన్న వారిని మాత్రమే పార్టీ నుండి బహిష్కరించాం కానీ మిగతా వారు పార్టీ నిబంధనలు ఉల్లంఘించిన కూడా అది మా మండల కమిటీ ఆధీనంలో లేకపోయేసరికి ఈ విషయాన్ని హై కమాండ్ దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.

# ఆటో యూనియన్ అధ్యక్షుడుగా జిట్టా స్వామి



**చిట్యాల జూలై 15(సాక్ష్యం)** చిట్యాల పట్టణ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులుగా జిట్ట స్వామి, ఉపాధ్యక్షులు గా గంగారపు గణేష్ ఎన్నికైనారు. చిట్యాల లో మంగళవారం నాడు జరిగిన ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ సమావేశం జరిపి, నూతన కార్యవర్గంను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ సమస్యల పరిష్కారానికి శాయ శక్తులా కృషి చేస్తామని తెలిపారు. యూనియన్ మాజీ అధ్యక్షులు కుక్కల ముత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గండమల్ల శంకర్, మునుకుంట్ల శ్రీను, జిట్ట సైదులు, చింత సురేష్, మహేష్, బరాల వెంకన్న, ఆగు అశోక్, ఐతరాజు గోపాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన గడువులోపు వన మహోత్సవం కింద మొక్కలు నాటాలి: సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

- పలు అంశాలపై ఎంపీడీవోలతో సమీక్ష





**నల్గొండ జిల్లా జూలై 15 (సాక్ష్యం)** నిర్దేశించిన సమయంలో వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సూచించారు. వారాంతపు సమీక్షలో భాగంగా మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాల్గొని ఎంపీడీవోలతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ సోక్ పిట్ల నిర్మాణం, పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాల్లో, న్యూట్రి గార్డెన్ల పెంపకం, వన మహోత్సం కింద గుంతలు తోవడం మొక్కలు నాటడం, నర్సరీలను చేపట్టడం, స్వచ్ఛభారత్ కింద పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ ఇందిరమ్మ ఇండ్లలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, సేగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఆర్డీవో శేఖర్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పంచాయతీరాజ్ ఈఈ తదితరు అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం: పాలకుర్తి ఎమ్మెల్యే





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ పథకాల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం మంగళవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన నిరుపేద కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రభుత్వ మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా, ప్రజా ఉద్దేశ్యానికి అనుగుణంగా సాగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ఇల్లు అన్నది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రధానమైన అవసరం. ఇది కేవలం గృహం కాదు, ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవాన్ని తీసుకొచ్చే ఆశ్రయం. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి దిశానిర్దేశంలో నిరుపేద కుటుంబాలకు ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మళ్లీ ప్రారంభించింది. ఈరోజు మంజూరు అయిన పట్టాల వల్ల ఎంతోమంది కుటుంబాలకు ఆశా కిరణం కనిపించనుంది.. అలాగే, లబ్ధిదారులు పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో పారదర్శకత, నాణ్యత కచ్చితంగా పాటించాలన్నారు. ఇది ఒక చారిత్రక దశగా చెప్పవచ్చు. ప్రభుత్వ నిధులు నిజంగా అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి లబ్ధిదారుడూ తమ హక్కుగా మంజూరైన ఇల్లు నిర్మించుకునే వరకు అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తారు.. ఈ కార్యక్రమానికి బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం కనిపించగా, తమ జీవితంలో కొత్త దశకు ఇది నాంది అని ఆనందం వ్యక్తం చేశారు.

# కస్తూరిబా పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య

- తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకుల ఆందోళన



**కోదాడ జులై 15 (సాక్ష్యం)** విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మునగాల మండలం, కలకోవ గ్రామానికి చెందిన నిమ్మ వెంకటేశ్వర్లు వసుంధర దంపతుల కుమార్తె అయిన తనుషా మహాలక్ష్మి పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. తన తరగతి గదిలో ఫ్యాన్ కురేసుకొని వేలాడుతూ కనిపించడంతో వెంటనే నైట్ వాచ్మెన్ బుచ్చమ్మ పై అధికారులకు సమాచారం అందించారు. డీఈవో అశోక్ ఉటా ఊటీన పాఠశాలకు చేరుకొని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, నడిగూడెం ఎస్సై జి అజయ్ కుమార్ తో కలసి ఆత్మహత్య గల కారణాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మృతురాలి తల్లిదండ్రులతో కలిసి ఎస్ఎఫ్ఐ, పిడీఎస్యూ విద్యార్థి సంఘాలు నాయకులు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆందోళన చేపట్టారు. మృతిదేహాన్ని హుటాహుటిన సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంపై అనేక అనుమానాలు ఉన్నట్లు ఆరోపించారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయాలు వసతి గృహాలను తనిఖీ చేసిన కలెక్టర్: ఇలా త్రిపాఠి






**నల్లగొండ జులై 15 (సాక్ష్యం)** జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ హెచ్చరించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, గుర్రంపోడు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్, పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో గణితం పై ప్రశ్నలను అడిగి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు అందించే భోజనం పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. భోజనం, పారిశుధ్య లోపం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భోజనం, పారిశుధ్యం ఈ రెండు అంశాలపై పూర్తి శ్రద్ధ నిబద్ధతతో పనిచేయాలని, వంట గదులు, డైనింగ్ తో పాటు, పాఠశాల ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ప్రభుత్వం భవిత కేంద్రాలకు సరఫరా చేసిన ఆట వస్తువులు, ఇతర సామాగ్రిని పరిశీలించి సంబంధిత స్టాక్ రిజిస్టర్ లో కేంద్రం ఇన్చార్జిగా సంతకాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి పై వచ్చిన దరఖాస్తుల వివరాలను పరిశీలించారు. భూ భారతి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, గుర్రంపోడు మండల ప్రత్యేక అధికారి , జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి ,డీఈఓ బిక్షపతి, గుర్రంపోడు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ యాదగిరి, డి ఈ పరమేష్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రత్యేక అధికారి విజయశ్రీ, తదితరులున్నారు.

# వెలిమినేడు పీఏసీఎస్‌కి ఎఫ్‌పీఓ నిధులు



**చిట్యాల జులై 15 (సాక్ష్యం)** వెలిమినేడు పిఎసిఎస్ ఎన్ సి డీసీ (నేషనల్ కో ఆపరేటివ్ డెవెలప్ మెంట్ కార్పోరేషన్) వారు ఎఫ్ పి ఓ(ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్) సంస్థను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియం లో జరిగిన తొలి విడుత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని చెక్కులను అందజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందుకున్న వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కృషితో పిఎసిఎస్ ఎంపిక కావడం జరిగిందని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసివో పత్యా నాయక్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ లు, ఎఫ్ పిఓ కిఎంపికైన పిఎసిఎస్ చైర్మన్ లు, సీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు చేయూతను సద్వినియోగం చేసుకోవాలి

- పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఒకరోజు సదస్సు





**చిట్యాల జూలై 15(సాక్ష్యం)** మహిళలు చిన్న చిన్న వృత్తి వ్యాపారాల ద్వారా ఆర్థిక సాధికారత సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ అన్నారు. ఇందుకు ప్రభుత్వం, బ్యాంకులు చేయూత నిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆత్మస్థైర్యంతో మంచి ఆలోచన, పెట్టుబడి, నిబద్ధతతో వ్యాపారాలను ఏర్పాటు చేసి సమాజంలో పెద్ద వ్యాపారవేత్తలుగా రాణించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఆమె చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించి ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్న ఫాషన్ రంగంలో రాణిస్తున్న నాయిక ఫౌండర్ ఫల్గుణి నాయర్, అలాగే పిజ్జా తదితర వ్యాపారాలు ప్రారంభించిన వ్యాపారవేత్తలు ముందుగా చిన్నగా వ్యాపారాలు మొదలుపెట్టి ప్రస్తుతం కోట్లాది రూపాయల వ్యాపారాలు చేస్తున్నారని, వీరందరినీ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సూక్ష్మ, చిన్న మధ్య తరహా వ్యాపారాల, సంస్థల ఏర్పాటుపై స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఉద్దేశించి నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఒకరోజు అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారి కంటే ప్రైవేటు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారే ఎక్కువ మందికి సహాయం అందించవచ్చని ,అంతేకాక ఎక్కువ మందికి మేలు చేయవచ్చు అని చెప్పారు. ఎంఎస్ఎంఈ ద్వారా అనేక రకాల వ్యాపారాలను నిర్వహించే అవకాశాలు ఉన్నాయని, ముద్ర లోన్లు, పీఎంఈజీపి కింద వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించుకోవచ్చని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేతివృత్తులు, చిన్న వ్యాపారాలు, పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని, వ్యాపారాల నిర్వహణకు బ్యాంకులు పెట్టుబడిగా లోన్లు మంజూరు చేస్తాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అంతేకాక ప్రభుత్వం సైతం ఆర్థిక సహాయంతో పాటు ,శిక్షణ కార్యక్రమాలను ఇస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

- మాజీ ఎంపీపీ చింత కవిత రాధ రెడ్డి



**కోదాడ: జూలై 15 (సాక్ష్యం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని కోదాడ మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని నివాసం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను నీకు ఇబ్బందులకు గురి చేస్తూ విస్మరించారని ఆమె తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాష్ట్రం సుభిక్షంగా ఉందని గుర్తు చేశారు రాష్ట్రంలో రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు స్వేచ్ఛ లేదని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో కూడా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని తెలిపారు ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, చిమిరియాల మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్ ,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు ,ఎర్రవరం టిఆర్ఎస్ ఇంచార్జి వేమూరి మాధవరావు, మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్కే ఉద్దండు ,పట్టణ యువజన అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, మహిళా పట్టణ అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ, పట్టణ మరియు గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ కోచ్‌గా వరుణ్ ఆరోన్

ఐపీఎల్ 2026 సీజన్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ సమయాత్తమవుతోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఎదురైన ఘోర పరాజయాల నేపథ్యంలో జట్టు ప్రక్షాళనపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే బౌలింగ్ కోచ్‌ను మార్చింది. జేమ్స్ ఫ్రాంక్లిన్‌ను తప్పించి కొత్త బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్‌ను నియమించింది. ఈ విషయాన్ని సోమవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. 'మా కోచింగ్ విభాగానికి ఆజ్యం తోడైంది. మా కొత్త బౌలింగ్ కోచ్ వరుణ్ ఆరోన్‌కు స్వాగతం'అని సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్వీట్ చేసింది. జార□ండ్‌కు చెందిన వరుణ్ ఆరోన్..అత్యంత వేగవంతమైన బౌలర్‌గా గుర్తింపు పొందాడు. 2011-2015 మధ్య భారత్ తరపున 9 వన్డేలు, 9 టెస్ట్‌లు ఆడిన వరుణ్ ఆరోన్..29 వికెట్లు తీసాడు. వేగం అతని ప్రధాన బలం అయినప్పటికీ, తరచుగా గాయాల బారిన పడటం వరుణ్ ఆరోన్ కెరీర్‌పై ప్రభావం చూపింది.ఐపీఎల్‌లో 59 మ్యాచ్‌లు ఆడిన వరుణ్ ఆరోన్ 8.94 ఎనానమీతో 44 వికెట్లు పడగొట్టాడు. 2011లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన వరుణ్ అరోన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (2014-2016), కింగ్స్ ఎలెవన్ పంజాబ్ (ప్రస్తుతం పంజాబ్ కింగ్స్) (2017), రాజస్థాన్ రాయల్స్ (2019-2020), గుజరాత్ టైటాన్స్ (2022) జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. తన చివరి ఐపీఎల్ మ్యాచ్‌ను 2022లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడాడు. ఆ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించిన అతను కామెంటేటర్‌గా తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించాడు. ఎమ్ఆర్ఎఫ్ పేస్ ఫౌండేషన్‌లో యువ పేసర్లకు వరుణ్ ఆరోన్ మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇది తప్పా కోచ్‌గా అతనికి ఎలాంటి అనుభవం లేదు.వరుణ్ ఆరోన్ నియామకంపై సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు సరైన ఎంపిక అంటే మరికొందరు మాత్రం తప్పుబడుతున్నారు. బౌలర్‌గానే వరుణ్ ఆరోన్ రాణించలేదని, కోచ్‌గా ఏం చేస్తాడని కొందరు విమర్శించగా.. ఇండియన్ కోచ్‌ను తీసుకోవడం మంచి నిర్ణయమని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ హెడ్ కోచ్‌గా డానియల్ వెటోరి బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2024 సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది.



# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ ఇంగ్లండ్ గడ్డపై రికార్డుల మోత మోగిస్తున్నాడు. యూత్ వన్డే సిరీస్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగి అరుదైన ఘనతను సొంతం చేసుకున్న వైభవ్ సూర్యవంశీ.. టెస్ట్ సిరీస్‌లోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైన వైభవ్(14).. రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ(56)తో రాణించాడు.అయితే బ్యాట్‌తో స్థాయికి తగ్గ ప్రదర్శన చేయకపోయినా బంతితో వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్ అయిన వైభవ్ సూర్యవంశీ రెండు వికెట్లు తీసాడు. అద్భుతమైన ప్రదర్శన కనబర్చిన ఇంగ్లండ్ కెప్టెన్ హంజా షేక్(84)తో పాటు థామస్ రెవ్(34)ను పెవిలియన్ చేర్చాడు. ఈ క్రమంలో అండర్ 19 టెస్ట్ క్రికెట్ చరిత్రలో వికెట్ తీసిన అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచాడు. 14 ఏళ్ల 107 రోజుల వయసులోనే వైభవ్ సూర్యవంశీ వికెట్ తీసాడు. ఈ క్రమంలో భారత అండర్ 19 క్రికెటర్ మనిషీ(15) రికార్డ్‌ను అధిగమించాడు. అతను 15 ఏళ్ల వయసులో వికెట్ తీసాడు.ఈ మ్యాచ్‌లో భారత్ భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 504 పరుగులు చేసిన భారత అండర్ 19 జట్టు.. ఇంగ్లండ్ అండర్ 19 టీమ్‌ను 439 పరుగులకే ఆలౌట్ చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో నాలుగో రోజు లంచ్ బ్రేక్ సమయానికి 209/8 పరుగులు చేసింది. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 310 పరుగులకు చేరింది.

# పంత్ ను త్వరగా ఔట్ చేయడంతోనే గెలిచాం: బెన్ స్టోక్స్

టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ డేంజరస్ బ్యాటరని, రెండు ఇన్నింగ్స్‌ల్లో అతన్ని త్వరగా ఔట్ చేయడంతోనే విజయం సాధించామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. రిషభ్ పంత్ రనౌట్ ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా పేర్కొన్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా హెూరాహెూరీగా సాగిన మూడో టెస్ట్‌లో ఇంగ్లండ్ 22 పరుగుల తేడాతో టీమిండియాను ఓడించింది. ఆఖరి సెషన్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా తృటిలో విజయాన్ని చేజార్చుకుంది. ఆఖరి వరకు రవీంద్ర జడేజా(181 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 61 నాటౌట్) చేసిన పోరాటం వృథా అయ్యింది.ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన బెన్ స్టోక్స్.. ఇదో గొప్ప విజయమని తెలిపాడు. జోఫ్రా ఆర్చర్ అద్భుతమైన బౌలింగ్‌తో తమ విజయంలో కీలక పాత్ర పోషించాడన్నాడు. 'ఇదో గొప్ప విజయం. సరిగ్గా 6 ఏళ్ల క్రితం ఇదే రోజు ఇక్కడే 2019 వన్డే ప్రపంచకప్ గెలిచాం. ఆ మ్యాచ్‌లోనూ జోఫ్రా ఆర్చర్ కీలక పాత్ర పోషించాడు. అందుకే ఈ రోజు ఉదయం జోఫ్రా ఆర్చర్‌తో పాటు నేను బౌలింగ్ చేశాను. ఆర్చర్ ఏదో ప్రత్యేకమైనదని చేస్తాడని నాకు అనిపించింది. నేను ఊహించినట్లుగానే రెండు కీలకమైన వికెట్లతో మ్యాచ్‌ను మావైపు మలుపు తిప్పాడు.జోఫ్రా ఆర్చర్‌తో ఫస్ట్ స్పెల్ వేయించడం వెనుక డ్రెస్సింగ్ రూమ్‌లో సుదీర్ఘ చర్చలు జరిగాయి. నిన్న(నాలుగో రోజు ఆట) బ్రైడన్ కార్స్ అద్భుతమైన స్పెల్ వేసాడు. మంచి రిథమ్‌తో దూకుడుగా బౌలింగ్ చేశాడు. కానీ జోఫ్రా ఆర్చర్‌కు బంతినివ్వాలని నా మనసుకు అనిపించింది. రీఎంట్రీలో తొలి మ్యాచ్ ఆడుతున్న అతను అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తాడని అనిపించింది. దేశం కోసం టెస్ట్ మ్యాచ్ గెలవడం కంటే మించినది ఏది లేదనే మనస్థత్వంతో బౌలింగ్ చేశాను. షోయబ్ బషీర్ గాయంతోనే బ్యాటింగ్ చేయడంతో పాటు బౌలింగ్ చేసి ఆఖరి వికెట్ పడగొట్టాడు. అతను ఓ ఫైటర్. నిన్నటి కంటే ఈ రోజు ఆట కాస్త భిన్నంగా సాగింది. నిన్న ఎక్కువ సేపు మైదానంలో ఉండాల్సి వచ్చింది. నిజాయితీగా చెప్పాలంటే నేను అలసిపోయాను. కానీ ఆట నన్ను ఆడేలా చేసింది. ఆల్‌రౌండర్‌గా మ్యాచ్‌పై ప్రభావం చూపేందుకు నాకు నాలుగు అవకాశాలు ఉంటాయి. ఆల్‌రౌండర్లకు కలిసొచ్చే గొప్ప విషయం ఇది. ఒక విభాగంలో రాణించకపోతే.. మరో విభాగంలో అవకాశం ఉంటుంది.ఈ మ్యాచ్‌లో నేను కీలకమైన స్పెల్ వేసాను. నా ప్రదర్శన పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. రిషభ్ పంత్‌ను రనౌట్ చేయడం ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్. ఎక్స్‌ట్రా కవర్ ఫీల్డింగ్ పొజిషన్ చాలా కీలకమైనది. అందుకే నేను అక్కడ నిలబడ్డాను. రిషభ్ పంత్ పరుగు తీయడంలో తడబడటం నాకు కనిపించింది. వెంటనే బంతిని అందుకొని రనౌట్ చేశాను. అది మ్యాచ్‌ను మలుపు తిప్పింది. రిషభ్ పంత్ అద్భుతంగా ఆడాడు. అతను ఎంత డేంజరస్ బ్యాటరో మాకు తెలుసు. ఈ ఉదయం అతన్ని జోఫ్రా ఆర్చర్ ఔట్ చేశాడు. అతను త్వరగా ఔటవ్వడం మాకు కలిసొచ్చింది. రెండు అద్భుతమైన జట్లు తలపడినప్పుడు మ్యాచ్‌లు ఇలానే ఉంటాయి. నువ్వా-నేనా అన్నట్లు ఈ మ్యాచ్ సాగింది. నాలుగు రోజులు విశ్రాంతి తీసుకొని తదుపరి టెస్ట్‌కు సిద్ధమవుతాం.'అని బెన్ స్టోక్స్ చెప్పుకొచ్చాడు.





# చరిత్ర సృష్టించిన స్కాట్ బోలాండ్!

ఆస్ట్రేలియా బౌలర్ స్కాట్ బోలాండ్ చరిత్ర సృష్టించాడు. పింక్ బాల్ టెస్ట్‌లో హ్యాట్రిక్ తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. వెస్టిండీస్‌తో కింగ్‌స్టన్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో బోలాండ్ ఈ ఫీట్ సాధించాడు. వరుస బంతుల్లో జస్టిన్ గ్రేవ్స్(11), షెమర్ జోసెఫ్(0), జోమెల్ వారికన్(0)లను పెవిలియన్ చేర్చాడు. బోలాండ్‌కు తోడుగా.. మిచెల్ స్టార్క్(6/9) నిప్పులు చెరగడంతో ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 176 పరుగుల తేడాతో గెలుపొందింది. . ఈ గెలుపుతో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను ఆసీస్ 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 225 పరుగులు చేసింది. స్టీవ్ స్మిత్(48), కామెరూన్ గ్రీన్(46) టాప్ స్కోరర్లుగా నిలిచారు. అనంతరం వెస్టిండీస్ 143 పరుగులకే కుప్పకూలింది. ఆసీస్ పేసర్లు స్కాట్ బోలాండ్(3/34), ప్యాట్ కమిన్స్ (2/24), జోష్ హాజెల్ వుడ్(2/32) సమష్టిగా రాణించి విండీస్ పతనాన్ని శాసించారు. మిచెల్ స్టార్క్(1/32) ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. 83 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 121 పరుగులకు ఆలౌటైంది. కామెరూన్ గ్రీన్(42) ఒక్కడే రాణించాడు. విండీస్ బౌలర్లలో అల్జారీ జోసెఫ్(5/27) ఐదు వికెట్లతో రాణించాడు.అనంతరం వెస్టిండీస్.. మిచెల్ స్టార్క్(6/9), బోలాండ్(3/2) హ్యాట్రిక్ ధాటికి 27 పరుగులకు ఆలౌటైంది. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్‌లో ఇది రెండో అత్యల్ప స్కోర్‌గా నిలిచిపోయింది. 1955లో ఇంగ్లండ్‌తో న్యూజిలాండ్ 26 పరుగులకే ఆలౌటైంది. టెస్ట్‌ల్లో హ్యాట్రిక్ తీసిన 10వ టెస్ట్ బౌలర్‌గా బోలాండ్ నిలిచాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో ఈ ఫీట్ సాధించిన 6వ బౌలర్‌గా నిలిచాడు. అతని కంటే ముందు జస్ప్రీత్ బుమ్రా, నసీమ్ షా, కేశవ్ మహరాజ్, గస్ అట్కిన్సన్, నోమన్ అలీ ఈ ఘనతను అందుకున్నారు.





# లెఫ్టార్మ్ స్పిన్నర్ లియామ్ డాసన్ రీఎంట్రీ

భారత్‌తో ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో ఆధిక్యంలోకి దూసుకెళ్లిన ఇంగ్లండ్.. నాలుగో టెస్ట్‌కు ముందు తమ జట్టులో కీలక మార్పులు చేసింది. లార్డ్స్ టెస్ట్‌లో తీవ్రంగా గాయపడిన షోయబ్ బషీర్.. జట్టుకు దూరం కాగా వెటరన్ లెఫ్టార్మ్ స్పిన్నర్ లియామ్ డాసన్ రీఎంట్రీ ఇచ్చాడు. 8 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఇంగ్లండ్ జట్టు పిలుపును అందుకున్నాడు.ఈ క్రమంలో ఇంగ్లండ్ క్రికెట్ వేల్స్ బోర్డు(ఈసీబీ) 14 మందితో కూడిన రివైజ్డ్ జట్టును మంగళవారం ప్రకటించింది.మూడో టెస్ట్‌లో బషీర్ చేతి వేలికి గాయం కావడంతో తదుపరి రెండు టెస్ట్‌లకు అతను దూరమయ్యాడని తెలిపింది. అతని స్థానంలో లియామ్ డాసన్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించింది. డాసన్ చివరగా 2017లో సౌతాఫ్రికాతో ఆడాడు. ఇటీవల దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తుండటంతో అతనికి ఈసీబీ అవకాశం కల్పించింది. బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేసే సామర్థ్యం డాసన్‌కు ఉండటం ఇంగ్లండ్ టీమ్‌కు కలిసొచ్చే అంశం. షోయబ్ బషీర్ దూరమైన నేపథ్యంలో డాసన్‌కు తుది జట్టులో చోటు దక్కనుంది. ఇంగ్లండ్ జట్టులో భాగంగా ఉన్న బెంచ్ ప్లేయర్స్ జెమీ ఓవర్టన్, సామ్ కుక్‌లను రిలీజ్ చేసింది. కౌంటీ క్రికెట్ ఆడేందుకు అనుమతిచ్చింది. జూలై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది.సోమవారం లార్డ్స్ వేదికగా ముగిసిన మూడో టెస్ట్‌లో భారత్ 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అనూహ్య మలుపులు, ఉత్కంఠతో సాగుతూ వచ్చిన మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యం టీమిండియా పతనాన్ని శాసించింది. 193 పరుగుల స్వల్ప లక్ష్య చేధనలో టీమిండియా 170 పరుగులకే ఆలౌటైంది. టెయిలెండర్స్ జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్‌లతో కలిసి రవీంద్ర జడేజా(61 నాటౌట్)ఒంటరిగా పోరాడినా ఫలితం లేకపోయింది.

30 బంతులాడిన సిరాజ్.. షోయబ్ బషీర్ బౌలింగ్‌లో దురదృష్టకర రీతిలో ఆఖరి వికెట్‌గా బౌల్డ్ అయ్యాడు. బషీర్ వేసిన బంతిని సిరాజ్ అద్భుతంగా డిఫెన్స్ చేసినప్పటికీ.. బంతి మెల్లిగా వెళ్లి వికెట్లను తాకింది. దాంతో భారత ఓటమి లాంఛనమైంది.

# మూడేళ్ల ముందే షెడ్యూల్ ప్రకటన

128 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత విశ్వ క్రీడల్లోకి క్రికెట్ రీఎంట్రీ ఇవ్వనుంది. 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌తో పున:ప్రవేశించనుంది. ఈ ఒలింపిక్స్‌లోని






క్రికెట్ షెడ్యూల్‌ను సోమవారం ప్రకటించారు. మూడేళ్ల ముందే ఈ షెడ్యూల్‌ను ప్రకటించడం గమనార్హం.లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్ 2028లో క్రికెట్ పోటీలు జూలై 12 నుంచి 29 వరకు జరగనున్నాయి. టీ20 ఫార్మాట్‌లో ఒలింపిక్స్ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. అన్ని మ్యాచ్‌లు లాస్ ఏంజెలెస్‌కు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న పమోనాలోని ఫెయిర్‌ప్లెక్స్‌లో ప్రత్యేకంగా నిర్మించబడే తాత్కలిక స్టేడియంలో జరుగుతాయి. పురుషులు, మహిళల విభాగాల్లో మొత్తం 6 అంతర్జాతీయ జట్టు విశ్వవేదికపై పోటీ పడనున్నాయి. గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ కోసం జట్ల మధ్య పోటీ ఉండనుంది. నాకౌట్(మెడల్స్) మ్యాచ్‌లు జూలై 20(మహిళలు), 29(పురుషుల) తేదీల్లో జరగనున్నాయి.జూలై 14, 21 తేదీల్లో ఎలాంటి మ్యాచ్‌లను షెడ్యూల్ చేయలేదు. ప్రతీ రోజు రెండేసి మ్యాచ్‌లు ఆడించనున్నారు. ఈ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం రాత్రి 9.30 గంటలకు, ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతాయి. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్-6 టీమ్స్.. ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తాయి. ప్రతీ జట్టుకు 15 మంది ఆటగాళ్లను మాత్రమే అనుమతిస్తారు. 1900 పారిస్ ఒలింపిక్స్‌లో చివరగా క్రికెట్‌ను భాగం చేశారు. ఆ సమయంలో గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మాత్రమే పోటీపడ్డాయి. అప్పుడు ఇరు జట్ల మధ్య అనధికారిక టెస్ట్ మ్యాచ్ జరగ్గా.. గ్రేట్ బ్రిటన్ విజేగతగా నిలిచి స్వర్ణ పతకం సాధించింది. క్రికెట్‌తో పాటు బేస్ బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోస్, స్క్వాష్ వంటి గేమ్స్‌ను ఒలింపిక్స్‌లో చేర్చారు.

## నట దిగ్గజాలు ఎన్టీఆర్, ఎంజీఆర్ ప్రేరణతో 'హరి హర వీరమల్లు'లో పవన్ కళ్యాణ్ పాత్రను రూపొందించిన దర్శకుడు జ్యోతి కృష్ణ

పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు' జూలై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం గురించి దర్శకుడు జ్యోతి కృష్ణ ఒక ఆసక్తికరమైన విషయాన్ని



పంచుకున్నారు. 'హరి హర వీరమల్లు' చిత్రంలో పవన్ కళ్యాణ్ పాత్రను రూపొందించడానికి దిగ్గజ నటులు ఎన్టీఆర్, ఎంజీఆర్ ల నుండి ప్రేరణ పొందానని జ్యోతి కృష్ణ వెల్లడించారు. ఎన్టీఆర్, ఎంజీఆర్ వంటి దిగ్గజ వ్యక్తుల మాదిరిగానే పవన్ కళ్యాణ్ లో ఉన్న అద్భుతమైన లక్షణాలను గమనించిన తర్వాతే ఆయన పాత్రను రాయడానికి ప్రేరణ పొందానని జ్యోతి కృష్ణ పేర్కొన్నారు.

ధర్మపరుడిగా, బలవంతుడిగా మరియు ప్రజల మనిషిగా పవన్ కళ్యాణ్ కి ఉన్న ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకొని 'హరి హర వీరమల్లు'లో ఆయన పాత్రను చాలా జాగ్రత్తగా రూపొందించినట్లు దర్శకుడు జ్యోతి కృష్ణ తెలిపారు. "ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఎంజీఆర్ గారు సందేశాత్మక మరియు నిజాయితీతో కూడిన సినిమాలు చేస్తూ నట జీవితాన్ని కొనసాగించారు. ఈ అంశం నాకు స్ఫూర్తినిచ్చింది. అందుకే 'హరి హర వీరమల్లు'లో 'మాట వినాలి' అనే శక్తివంతమైన మరియు ఆలోచింపజేసే పాటను స్వరపరిచాము. ఈ పాట యొక్క సారాంశం పవన్ భావజాలాన్ని ప్రతిబింబిస్తూ జీవితంలో సానుకూలత మరియు ధర్మాన్ని స్వీకరించడాన్ని తెలియజేస్తుంది. ఈ పాట ప్రేక్షకులను బాగా ప్రభావితం చేసింది." అని జ్యోతి కృష్ణ అన్నారు.

అదేవిధంగా, నటుడిగా ఎన్టీఆర్ యొక్క గొప్ప ప్రదర్శనలు పౌరాణిక మరియు జానపద చిత్రాల నుండి వచ్చాయి. ముఖ్యంగా రాముడు, కృష్ణుడు పాత్రలలో ఆయన ఒదిగిపోయిన తీరు చిరస్థాయిగా నిలిచిపోయింది. "ఎన్టీఆర్ గారు తన శక్తిని మరియు ధర్మాన్ని నిలబెట్టే సామర్థ్యాన్ని సూచించే విల్లు, బాణం పట్టుకున్న శ్రీరాముడిగా అద్భుతంగా చిత్రీకరించబడ్డారు. ఈ అంశం నుండి ప్రేరణ పొంది, 'హరి హర వీరమల్లు'లో పవన్ గారి కోసం విల్లు, బాణాన్ని రూపొందించాము. పవన్ కళ్యాణ్ యొక్క శక్తిని సూచించడానికి, న్యాయం కోసం పోరాడటానికి మరియు ధర్మాన్ని నిలబెట్టడానికి ప్రతీకగా ఈ ఆయుధాలు రూపొందించబడ్డాయి." అని జ్యోతి కృష్ణ వివరించారు. అలాగే తాను స్క్రిప్ట్ రాస్తున్నప్పుడు ప్రజలు పవన్ కళ్యాణ్‌ను కథానాయకుడిగా కాకుండా నాయకుడిగా చూస్తున్నారని గ్రహించానని ఆయన అన్నారు. "కథనాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేలా ప్రతి సన్నివేశాన్ని ప్రత్యేకంగా సృష్టించాలనుకున్నాను." అని జ్యోతి కృష్ణ చెప్పారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా "శ్రీమద్ భాగవతం పార్ట్-1" షూటింగ్ ప్రారంభం.

సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఆకాష్ సాగర్ చోప్రా నిర్మాణ సారథ్యంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం "శ్రీమద్ భాగవతం పార్ట్-1" సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను ప్రతిబింబించే ఒక గొప్ప ప్రయత్నంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు . "శ్రీమద్ భాగవతం" వంటి గాఢమైన ఆధ్యాత్మిక కథాంశం ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభవాన్ని అందించనుంది.

హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక రామోజీ ఫిల్మ్ సిటీలో "శ్రీమద్ భాగవతం పార్ట్-1" చిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం జూలై 14,2025న ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి, ప్రముఖ నిర్మాత మోతీ సాగర్, సీహెచ్ కిరణ్(చైర్మన్, ఎండి రామోజీ గ్రూప్), శ్రీమతి విజయేశ్వరి(ఎండి, రామోజీ ఫిల్మ్ సిటీ) తదితర ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలోనే రామోజీ ఫిల్మ్ సిటీ ఒక యూనిక్ ఫిల్మ్ సిటీ.. అలాంటి రామోజీ ఫిల్మ్ సిటీ తెలంగాణలో ఉండటం మనకు గర్వకారణం. శ్రీమద్ భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు సినిమా టీమ్ ను అభినందిస్తున్నా. తరం మారుతున్న ఈ సమయంలో 'శ్రీమద్ భాగవతం' లాంటి సినిమాలు చాలా అవసరం. నలభై ఏళ్ల క్రితం రామాయణం సీరియల్ రామాయణాన్ని అందరికీ చేరువ చేసింది. కోవిడ్ టైమ్ లో మళ్లీ రామాయణం సీరియల్ ను టెలికాస్ట్ చేస్తే రికార్డు సృష్టించింది.

2035 లోగా తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమిగా తీర్చి దిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమిగా తీర్చిదిద్దాలని ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఇందుకోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటున్నాం.. 2047 విజన్ డాక్యుమెంట్ లో సినిమా రంగానికి ఒక ప్రత్యేక చాప్టర్ ఉంటుంది. ఆనాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం



సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. శ్రీమద్ భాగవతం పార్ట్-1 సినిమా అంత హిట్ అవ్వాలని కోరుకుంటున్నా మూవీ టీమ్ కు నా అభినందనలు. రాబోయే రోజుల్లో హాలీవుడ్ సినిమాలు కూడా హైదరాబాద్‌లో షూటింగ్ చేసే స్థాయికి ఎదగాలని మా ఆకాంక్ష," అని ఆయన పేర్కొన్నారు.

ఈ చిత్రం తెలంగాణలో సినిమా పరిశ్రమకు కొత్త ఊపిరి పోసే అవకాశం ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి అత్యాధునిక సౌకర్యాలు దీనికి దోహదపడతాయని సినీ పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. "శ్రీమద్ భాగవతం పార్ట్-1" చిత్రం తెలుగు సినిమా ఖ్యాతిని మరింత పెంచే దిశగా ఒక ముందడుగుగా భావిస్తున్నారు.

ఈ ప్రాజెక్ట్‌లో అత్యుత్తమ ప్రపంచ స్థాయి ప్రతిభావంతులు కూడా ఉన్నారు, మిస్టర్ క్లైడ్ ఎడ్వర్డ్స్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు, ఆయన లైఫ్ ఆఫ్ పై, హ్యారీ పాటర్ సిరీస్, ది జంగిల్ బుక్, మార్వెల్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ మరియు మరెన్నో అంతర్జాతీయ చిత్రాలు మరియు సిరీస్‌లకు విజువల్ ఎఫెక్ట్స్ నిర్మాత మరియు సూపర్‌వైజర్‌గా ఉన్నారు. 20 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన AFI నుండి సినిమాటోగ్రఫీలో మాస్టర్స్ గ్రాడ్యుయేట్ అయిన ఫోటోగ్రఫీ డైరెక్టర్ జోయెల్ షాఫెర్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో చేరారు, మిషన్: ఇంపాజిబుల్, స్టార్ ట్రెక్ మరియు ఫాస్ట్ & ఫ్యూరియస్ 7 వంటి బ్లాక్‌బస్టర్‌లను కలిగి ఉన్న అతని క్రెడిట్‌లు.

శ్రీమద్ భాగవతం మొదటి భాగం 2026లో బహుళ భాషలలో గ్రాండ్ థియేటర్లలో విడుదల కానుంది మరియు 1987 రామాయణంపై పనిచేసిన అదే బృందం నాలుగు సంవత్సరాలకు పైగా సంస్కృత పరిశోధనతో భక్తిపూర్వకంగా రూపొందించబడింది. కథపై లోతైన దృష్టితో, భక్తి అంశాలలోకి లోతుగా వెళుతూ, ఈ ప్రాజెక్ట్ IMAX-సర్టిఫైడ్ లార్జ్-ఫార్మాట్ కెమెరాలను ఉపయోగించి చిత్రీకరించబడుతుంది మరియు అనుభవాన్ని మెరుగుపరచడానికి గ్లోబల్ గ్రేడ్ విజువల్ ఎఫెక్ట్‌లను కలిగి ఉంటుంది – భారతదేశ పవిత్ర వారసత్వం మరియు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని మునుపెన్నడూ లేని విధంగా ప్రపంచ ప్రేక్షకులకు తీసుకువస్తుంది.

భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వం, విలువలు మరియు దైవిక కథలను కొత్త తరానికి – భాషలలో, ఖండాలలో మరియు కాలానుగుణంగా తిరిగి పరిచయం చేయడానికి ఈ ప్రాజెక్ట్ ఒక ఉద్యమంగా లక్ష్యంగా పెట్టుకుంది.

డాక్టర్ రామానంద్ సాగర్ మరియు శ్రీమతి లీలా సాగర్ జ్ఞాపకార్థం అంకితం చేయబడిన ఈ చిత్రం వారి శాశ్వత వారసత్వానికి హృదయపూర్వక నివాళి.

## యోగేష్, సన్నీ లియోన్ ప్రధాన పాత్రల్లో నటించిన సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రం "త్రిముఖ" టైటిల్ మోషన్ పోస్టర్ విడుదల

మనసును కదిలించే థ్రిల్లర్‌గా రూపొందుతున్న "త్రిముఖ" చిత్రం నుంచి టైటిల్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ చిత్రంలో యోగేష్ కల్లే, సన్నీ లియోన్, ఆకృతీ అగర్వాల్, మొట్టా రాజేంద్రన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇది ఒక సైకలాజికల్ థ్రిల్లర్ గా ప్రేక్షకుల ముందుకు త్వరలో రానుంది.టైటిల్ మోషన్ పోస్టర్‌లో ప్రతి ఫ్రేమ్ కూడా సస్పెన్స్‌తో నిండి ఉంది. ఒక మానవ మెదడు, దాని చుట్టూ చుట్టుముట్టిన విద్యుత్ కరెంట్ వేగం, రహస్యాలతో నిండిన కన్ను, దురుద్దేశంతో ఉన్నట్లు కనిపించే సూది, చివరగా రెండు ఉగ్ర గద్దల మధ్య ఉత్కంఠ పుట్టించే చీకటి శైలి అని కలిసి త్రిముఖ ఒక సైంటిఫిక్ సైకలాజికల్ థ్రిల్లర్ గా రూపుదిద్దుకుంటుంది.

సాధారణ పోస్టర్ కాదు, ఈ పోస్టర్ త్రిముఖ చిత్రం పైన కొంత ఆసక్తి కలుగజేస్తుంది. పోస్టర్ లాగానే మా చిత్రం కూడా అంత కొత్తగా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. త్రిముఖ ఒక రహస్య కథ. ఒక మానసిక ప్రయాణం. ఒక నమ్మలేని వాస్తవం. త్వరలో థియేటర్లలో వాస్తవాన్ని చూపేందుకు సిద్ధమవుతోంది!



## జానకి వర్సెస్ కేరళ పేరు మార్పు

మలయాళంలో అనుపమ పరమేశ్వరన్, సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన కోర్ట్‌రూమ్ డ్రామా చిత్రం జానకి వర్సెస్ కేరళ టైటిల్ చుట్టూ నెలకొన్న వివాదం చివరకు ముగిసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సూచనలతో మేకర్స్ -టైటిల్ మార్చేందుకు అంగీకరించారు. 'జానకి వర్సెస్ కేరళ' అనే టైటిల్



రాష్ట్రాన్ని లక్ష్యం చేస్తుందని కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టైటిల్ మార్పును సూచించగా, దాన్ని నిర్మాతలు ఆమోదించారు. దీంతో సినిమా కొత్త టైటిల్‌గా 'జానకి వి స్టేట్ ఆఫ్ కేరళ' ను ఫిక్స్ చేశారు. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలైంది. ఇందులో కథానాయిక జానకి విద్యాధరన్ (అనుపమ పరమేశ్వరన్) పై జరిగే లైంగిక దాడి, ఆ తర్వాత ఆమె న్యాయానికి కోసం చేసే పోరాటం ప్రధాన ఇతివృత్తంగా కనిపిస్తుంది. ఇది సమాజంలో మహిళల ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేస్తూ, చట్ట వ్యవస్థపైనా ఓ బలమైన సందేశం ఇస్తుందని అర్థమవుతోంది. ఈ చిత్రంలో దివ్య పిళ్ళై, శృతి రామచంద్రన్, అస్కర్ అలీ, మాధవ్ సురేష్ గోపి, బైజు సంతోష్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. కాస్మోస్ ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై జె. ఫణీంద్ర కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. త్వరలో సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు.



## కర్జన్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సుబోధ్ భావే హీరోగా ఆదిత్య ఓం తెరకెక్కించిన 'సంత్ తుకారాం' జూలై 18న విడుదల

ఆదిత్య ఓం దర్శకుడిగా, నిర్మాతగా, హీరోగా ఎన్ని రకాల ప్రయోగాల్ని చేస్తూ ఉన్నారో అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు 'సంత్ తుకారం' అంటూ దర్శకుడిగా రాబోతోన్నారు. 17వ శతాబ్దపు మరాఠీ సాధువు-కవి భక్తిని ప్రతిఘటనగా మార్చిన సంత్ తుకారాం జీవితం, వారసత్వం, సాహిత్య విప్లవం ఆధారంగా ఆదిత్య ఓం ఈ 'సంత్ తుకారం' చిత్రాన్ని రూపొందించారు. ఈ చిత్రంలో ప్రముఖ మరాఠీ నటుడు సుబోధ్ భావే టైటిల్ రోల్‌ను పోషిస్తున్నారు. మరాఠీ, హిందీ సినిమాల్లో భావే తన అద్భుతమైన నటనతో అందరినీ మెప్పించారు. ఇక ఇప్పుడు 17వ శతాబ్దపు సాధువైన సంత్ తుకారం పాత్రలో మెప్పించబోతోన్నారు. ఈ చిత్రం జూలై 18, 2025న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్ ను విడుదల చేశారు.

ఈ చిత్రంలో శివ సూర్యవంశీ, షీనా చోహన్, సంజయ్ మిశ్రా, అరుణ్ గోవిల్, శిశిర్ శర్మ, హేమంత్ పాండే, గణేష్ యాదవ్, లలిత్ తివారీ, ముఖేష్ భట్, గౌరీ శంకర్, ట్వింకిల్ కపూర్, రూపాలి జాదవ్, DJ అక్బర్ సామి వంటి ప్రఖ్యాత నటులు కీలక పాత్రలకు జీవం పోశారు. ప్రముఖ నటుడు ముఖేష్ ఖన్నా ఇచ్చిన వాయిస్ ఓవర్ సినిమాకి హైలెట్ కానుంది.

నిఖిల్ కామత్, రవి త్రిపాఠి, వీరల్, లావన్ స్వరపరిచిన పాటలు అందరినీ ఆకట్టుకోనున్నాయి. శాస్త్రీయ, జానపద, భక్తి భావాల్ని కలిగించేలా పాటలు ఉండనన్నాయి. ప్రతి పాట తుకారాం పాత్ర భావోద్వేగ, తాత్విక పరిణామాన్ని ప్రతిధ్వనిస్తుంది. పురుషోత్తం స్టూడియోస్‌తో కలిసి బి. గౌతమ్‌కు చెందిన కర్జన్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం పాన్-ఇండియా వైడ్‌గా రిలీజ్ కాబోతోంది.

## జూనియర్'లో ఇప్పటివరకూ చేయని చాలా డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను

### సినిమా ఖచ్చితంగా అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుంది: హీరోయిన్ జెనీలియా

ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, రాధా కృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. జెనీలియా కీలక పాత్ర పోషిస్తున్నారు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమా పాటలు చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. టీజర్, ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రానికి స్టార్ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ డివోపీగా పని చేస్తున్నారు. సినిమా జూలై 18న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

దాదాపు 13 ఏళ్ల తర్వాత సౌత్ సినిమా సినిమా చేస్తున్నారు. జూనియర్ లో మిమ్మల్ని అంతగా ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్ ఏమిటి?
– ఈ ప్రాజెక్టు మూడేళ్ల క్రితం నా దగ్గరికి వచ్చింది. అయితే చేయాలా వద్దా అనేది ఇంకా డిసైడ్ చేసుకోలేదు. రితేష్ ఈ కథ గురించి నాకు చాలా పాజిటివ్ గా చెప్పారు. ఒకసారి విన్న తర్వాత నిర్ణయం తీసుకో అన్నారు. దర్శకుడు ఆ కథ, అందులో నా పాత్రను చెప్పిన విధానం నాకు ఎంతగానో నచ్చాయి.

-నేను బిగినింగ్ నుంచి ఎప్పుడూ చేయని కొత్త క్యారెక్టర్స్ చేయాలనే



ఉద్దేశంతోనే సినిమాలు చేస్తూ వచ్చాను. ఇందులో నా పాత్ర చాలా స్పెషల్. ఇప్పటి వరకు ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు. అందుకే తప్పకుండా సినిమా చేయాలి అనిపించి చేశాను.

-ఈ సినిమా ఒక అద్భుతమైన ప్యాకేజ్. దేవి శ్రీ ప్రసాద్, సెంథిల్ కుమార్ వీళ్ళ అందరితో పనిచేయడం రీయూనియన్ లా అనిపించింది.

ట్రైలర్ లో చూసినప్పుడు మీ క్యారెక్టర్ చాలా సీరియస్ గా ఉంటుందని అనిపించింది?
-సీరియస్ అనడం కంటే ఒక మంచి బాస్ క్యారెక్టర్. సినిమా ముందుకెళ్తున్న కొద్ది ఆ క్యారెక్టర్ లో చాలా మార్పులు వస్తాయి. అవన్నీ కూడా చాలా కొత్తగా ట్రీట్ చేశారు డైరెక్టర్.

**కిరీటి గురించి?**
-నేను ఇప్పటివరకు చాలామంది కొత్త నటులతో పనిచేశాను. అయితే కిరీటి మాత్రం చాలా కాన్ఫిడెంట్ యాక్టర్. అద్భుతమైన డాన్సర్, పెర్ఫార్మెన్స్ అన్ని వండర్ఫుల్ గా చేశాడు. చాలా హార్డ్ వర్కింగ్ చేసి కంప్లీట్ ఎఫర్ట్ పెట్టాడు.

**సెంథిల్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**
-మేము కలిసి సై సినిమా చేశాం. ఆయన బాహుబలి ఆర్ఆర్ఆర్ లాంటి అద్భుతమైన సినిమాలు చేసి వచ్చారు. చాలా రోజుల తర్వాత ఆయనతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా అనిపించింది.

**మీరు కెరీర్ చాలా పీక్ స్టేజ్ లో ఉన్నప్పుడు సినిమాలకి బ్రేక్ ఇచ్చారు కదా..ఆ రిగ్రేట్ ఏమైనా ఉందా?**
-లేదండి. జీవితమన్నప్పుడు అన్ని ఉంటాయి. అయితే ఎన్నో అద్భుతమైన సినిమాలు చేశాను. బొమ్మరిల్లు హాసిని వెరీ మెమొరబుల్ క్యారెక్టర్. అలాగే హ్యాపీలో మధుమతి, కథ సినిమా.. ఇప్పటికీ ఆడియన్స్ నా క్యారెక్టర్స్ పేరుతోనే నన్ను పిలుస్తుంటారు. అది ఒక నటిగా చాలా గొప్ప ఆనందాన్ని ఇస్తుంది.

**యాక్టింగ్ ని ఇకపై కొనసాగిస్తారా?**
-కచ్చితంగా. మంచి క్యారెక్టర్స్ వస్తే నటించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. చిన్న క్యారెక్టర్ అయినా గుర్తుండిపోయే క్యారెక్టర్ చేయడం నాకు ఇష్టం.

జూనియర్ సినిమా లో ఆడియన్స్ మిమ్మల్ని ఎలా చూడబోతున్నారు?
-నిజానికి ఇప్పుడు ఇప్పటివరకు చేయని క్యారెక్టర్ ఈ సినిమాలో చేశాను. ఆడియన్స్ ఎలా రిసీవ్ చేసుకుంటారనే ఎక్సయిట్మెంట్ నాకూ ఉంది. జూలై 18 కోసం ఎదురుచూస్తున్నాను.

**మీకు డ్రీమ్ రోల్స్ ఏమైనా ఉన్నాయా?**
-ఇండస్ట్రీలోకి రావడం, ఇన్ని పాత్రలు చేయడం, ప్రేక్షకుల నుంచి విశేషమైనటువంటి అభిమానాలు పొందడం ఇదంతా కూడా నాకు ఒక డ్రీమ్ లాగా అనిపిస్తుంది. ఇంతకుమించిన డ్రీమ్ ఏమీ లేదు.

**శ్రీలీల గురించి?**
-శ్రీలీల అమేజింగ్ డాన్సర్. అద్భుతమైన పెర్ఫార్మర్. చాలా ఎనర్జిటిక్ గా ఉంటుంది.

**దేవిశ్రీప్రసాద్ మ్యూజిక్ గురించి?**
-దేవిశ్రీప్రసాద్ అద్భుతమైన కంపోజర్. ఆయన ఒక సినిమాలో ఉండడం బ్లెస్సింగ్. ఆయన చాలా పాజిటివ్ గా ఉంటారు. ప్రతి సినిమాకి ఒక అద్భుతమైన ఎనర్జీ తీసుకొస్తారు. ఇందులో వైరల్ వయ్యారి పాట సూపర్ హిట్ అయింది. రితేష్ కి కూడా ఆ పాట చాలా ఇష్టం.

**నిర్మాత సాయి గారి గురించి?**
-ఈ ప్రాజెక్ట్ గురించి సాయిగారే చెప్పారు. చాలా సపోర్ట్ చేశారు. చాలా కేర్ తీసుకున్నారు. సినిమాని ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా చాలా గ్రాండ్ గా నిర్మించారు.

**బొమ్మరిల్లులో కోట శ్రీనివాసరావు గారు లాంటి గొప్ప నటుడుతో నటించారు కదా.. ఆ ఎక్స్పీరియన్స్ గురించి?**
-కోట శ్రీనివాసరావు గారు లాంటి గొప్ప నటుడితో నటించడం నా అదృష్టం. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఆయన లేకపోవడం సినిమా పరిశ్రమకు తీరని లోటు.

**రామ్ చరణ్ గారు, ఎన్టీఆర్ గారు, బన్నీ గారు.. ఇప్పుడు పెద్ద పాన్ ఇండియా సినిమాలు చేస్తున్నారు కదా.. మీ కోస్టార్స్ గా ఎలా అనిపిస్తుంది?**
-వాళ్లందరూ కూడా నా ఫ్రెండ్స్. చాలా అద్భుతమైన ప్రతిభ ఉన్న హీరోస్. ఇప్పుడు వారిని సూపర్ స్టార్స్ గా చూస్తున్నప్పుడు చాలా ఆనందంగా అనిపిస్తుంది.

**రితేష్ గారితో సినిమా చేసే ఆలోచన ఉందా ?**
-మజిలీ రీమేక్ చేశాం. అది అద్భుతమైన విజయాన్ని ఇచ్చింది. మరో మంచి లవ్ స్టోరీ కుదిరితే సినిమా చేయాలని ఆలోచన అయితే ఉంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756